
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ వివరాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 113 | ది.2-7-2025 | బుధవారం | ఎడిటర్ : వీర్ల శ్రీరామ్ యాదవ్ | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 113 | Date : 2-7-2025 | Wednesday | Editor : Veerla Sree Ram Yadav. | Pages : 8 | Rs.1/- |


# పింఛన్ల పంపిణీతో గ్రామాల్లో పండగ సందడి

- గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్లు దోచేశారు
- అమ్మఒడిలోనూ మోసం చేశారు..మన ప్రభుత్వంలో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం
- మెగా డీఎస్సీకీ అడ్డంకులు సృష్టించారు
- నెలలోనే ఉపాధ్యాయ కొలువులు భర్తీ చేస్తాం
- ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే తాట తీస్తా..గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలి?
- ప్రజల కోసం రాజకీయ నేరస్తులపై పోరాటం చేయాల్సి వస్తోంది
- కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం..మూడోసారి నిర్వహించే భాగ్యం నాకే దక్కింది
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- కొవ్వూరు నియోజకవర్గం, మలకపల్లిలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం





**కొవ్వూరు,జూలై 1 (వార్తాప్రభ) :** ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేయడంతో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్లు దోచేశారని అన్నారు. అమ్మఒడి పేరుతో మోసం చేస్తే... ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం అందిస్తోందని చెప్పారు. కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సానమాండ్ర పోశిబాబు ఇంటికి వెళ్లి చర్మకార పింఛను అందజేశారు. అనంతరం పోశిబాబు కుటుంబసభ్యులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరో లబ్ధిదారు గెడ్డం కృష్ణదుర్గ నివాసానికి వెళ్లి వితంతు పెన్షన్ అందజేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**మన ప్రభుత్వమే అధిక పింఛన్లు ఇస్తోంది..** 'గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా వచ్చేవికావు. రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు వచ్చేవి కావు. కానీ మన ప్రభుత్వం వచ్చాక ఒకటవ తేదీనే ఇస్తున్నాం. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలకు పెంచాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమ్మైన వారికి రూ.15 వేలు ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. గత ప్రభుత్వం పింఛను పెంచుతామని ఏం చేసిందో చూశారుగా. పెద్ద పెద్ద రాష్ట్రాలు పెన్షన్ పంపిణీలో మన దరిదాపుల్లో లేవు. ఏ రాష్ట్రంలోనూ ఇంతపెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు. పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు వెచ్చిస్తున్నాము.. తెలంగాణలో కేవలం రూ. 8 వేల కోట్లు, కేరళలో రూ.7,200 కోట్లు పింఛను కోసం ఖర్చు చేస్తున్నారు.' అని సీఎం వివరించారు.

**రాజకీయ ముసుగులో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కుదరదు..** 'గత ప్రభుత్వంలో వైకల్యం లేకున్నా పింఛన్లు ఇచ్చారు. ఐదేళ్లలో అరాచకాలు చేశారు. రాజకీయ ముసుగు వేసుకుని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే వారి విషయంలో కఠినంగా ఉంటాను. ప్రజా ధనం దుర్వినియోగం కానివ్వను. ప్రజా ప్రభుత్వంలో మోసాలకు తావులేదు. ఏడాదిగా పోటీ పడి పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వ యంత్రాంగాన్ని నేను అభినందిస్తున్నాను. పింఛను ఇచ్చేప్పుడు నవ్వుతూ, సేవాభావంతో ఇవ్వాలని సూచించాను. మనం పవిత్రమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నాం. మీరు పెన్షన్ తీసుకున్న వెంటనే ఎంత డబ్బు తీసుకున్నారో యాప్ లో ఒక మెసేజ్ వస్తుంది. ఒకప్పుడు భర్త చనిపోతే వితంతువుకు పింఛను ఇచ్చేవారు కాదు. కానీ నేడు భర్త చనిపోతే వెంటనే ఆటోమేటిక్ గా భార్యకు పింఛను ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. మూడు నెలల పింఛను ఒకేసారి తీసుకునేలా ఏర్పాట్లు చేశాం. రాష్ట్రంలో రెండు నెలలు పింఛను తీసుకోని వారు లక్షా 20 వేల 461 మంది ఉన్నారు. వీరికి పింఛను ఇవ్వకపోతే రూ. 98 కోట్ల 19 లక్షలు ప్రభుత్వానికి మిగులుతుంది. కానీ ఆ ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదు.' అని అన్నారు.

**కనీవిని ఎరుగని రీతిలో పుష్కరాలు..** 'వైసీపీ నేతలు మెగా డీఎస్సీకి అడ్డంకులు సృష్టించారు. అయినప్పటికీ నెలలోగా ఉపాధ్యాయుల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎవరైనా డగ్స్, గంజాయి అమ్మితే తాట తీస్తా. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలి? ప్రజలను కాపాడుకోడానికి నేరస్థులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. సమైక్యాంధ్రలో, నవ్యాంధ్రలో ముఖ్యమంత్రిగా నా ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు నిర్వహించాను. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం. నేను, నా మిత్రుడు పవన్ కల్యాణ్ చెప్పినట్టే మాట నిలబెట్టుకుంటున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నాం. ఏడాది పాలన పూర్తి చేసి సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. సీఎం పదవి నాకు కొత్త కాదు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రి గా ఉన్నాను. 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. కానీ గత ఐదేళ్లు జరిగిన విధ్వంసం నా జీవితంలో చూడలేదు. వ్యవస్థలు పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ విధ్వంసమైంది. ప్రభుత్వ విభాగాలు పనిచేయలేదు. వాటన్నింటినీ అధ్యయనం చేయడానికి నాకే ఏడాది పట్టింది. 204 అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం.

# కంపెనీ యాజమాన్యం ఎక్కడా..?

## -అధికారుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నల వర్షం



**హైదరాబాద్,జూలై 1 (వార్తాప్రభ) :** పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన దురదృష్టకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం ఉదయం ఆయన పటాన్ చెరులోని ధృవ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఆ తరువాత ఘటన స్థలిని పరిశీలించారు. అక్కడే ఉన్న మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకట స్వామి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రమాదం ఎలా జరిగింది..? మృతులు..? క్షతగాత్రుల గురించి ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. పలు శాఖల అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఏం చేస్తున్నారు..? ఇంతకు ముందెప్పుడైనా ఇలా జరిగాయా..? ఇండస్ట్రీస్, బాయిలర్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా..? అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# క్రీడా శాఖలో సమూల మార్పు

- విధుల్లో అలసత్వం వద్దు
- స్పోర్ట్స్ స్కూళ్ల ఎంపికలో పైరవీలకు తావు లేదు
- కోచులకు పునఃశ్చరణ తరగతులు
- స్పోర్ట్స్ స్కూళ్ల పనితీరు మెరుగుపడాలి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్,జూలై 1 (వార్తాప్రభ) :** తెలంగాణ క్రీడా పాఠశాలల్లో సమూల మార్పు జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర క్రీడ యువజన సర్వీసులు, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం హకీంపేటలోని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలను స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి సందర్శించారు. మంగళవారం నుంచి ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికల ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ క్రీడా పాఠశాలలు హకీంపేట కరీంనగర్ అదిలాబాదుల లో క్రీడా పాఠశాల నిర్వహణలో సమూలమైన మార్పులు జరగాల్సిన అవసరం ఉందని మూడు నెలల్లో వీటి పనితీరును మెరుగుపరిచి చూపిస్తామని ఆయన ప్రకటించారు. క్రీడా పాట శాలల ఎంపికలో ఎటువంటి పైరవీలకు ఆస్కారం ఉండకూడదని, పాఠశాలల విద్యార్థుల ఎంపికలో ఎటువంటి ఒత్తిడిలు వచ్చిన పారదర్శకంగా వ్యవహరించి క్రీడల్లో ప్రతిభ ఉన్న వారిని ఎంపిక చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కరీంనగర్ అదిలాబాద్ లో ఉన్న పాఠశాలల కూడా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ సందర్భంగా విద్యార్థుల్లో తల్లిదండ్రులు అందరితో ఆయన మాట్లాడుతూ, ఎంపిక కానీ పిల్లలను క్రీడలకు దూరం చేయకుండా వారిని క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడా పాఠశాలలు అకాడమీ లలో విద్యార్థుల ఎంపిక తర్వాత వారికి మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా కోచులు సిబ్బంది శ్రద్ధ వహించాలన్నారు. నూతన క్రీడా విధానం అనుసరించి అంచలంచలుగా కోచులు మరియు క్రీడా సిబ్బంది సంఖ్యను పెంచుకుంటూ పోవడమే కాకుండా , ప్రతి సంవత్సరం కోచులకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించి వారి పనితీరును మెరుగు పరుస్తామని అన్నారు. ఫలితాలు సాధించే కోచులను ప్రోత్సహిస్తూనే, ఫలితాలు తీసుకురాని, క్రీడా శిక్షకులను ఉపేక్షించబోమని ఆయన అన్నారు. ఇకముందు స్పోర్ట్స్ స్కూల్ లను అకాడమీ లను ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన స్పోర్ట్స్ స్కూల్ క్యాంటీన్, కిచెను ను పరిశీలించి మరింత శుభ్రతను పాటించాలని పిల్లలకు అందించే ఆహారం మరింత పరిశుభ్రంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో పాటు లైన్లో నిలబడి, భోజనం తీసుకోవడమే కాకుండా వారితో కలిసి భోజనం చేశారు. ప్రతి 10 సంవత్సరాల నుండి క్రీడా శాఖ పనితీరు కుంటుపడిందని, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని రంగాల్లో మాదిరిగానే క్రీడా శాఖలో మార్పు మొదలైందని, సీఎం రేవంత్ రెడ్డి గారి ఆలోచన అందుకొని క్రీడాభివృద్ధి కోసం శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి టీ మమత, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, స్పోర్ట్స్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీవీ పట్టాభిరాం ఇక లేరు



**హైదరాబాద్,జూలై 1 (వార్తాప్రభ) :** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి బీవీ పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.ఆయన వయస్సు 75 ఏళ్లు. కేవలం హిప్నాటిస్ట్ గా, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా ఆయన తన ప్రసంగాలూ, ప్రదర్శనలతో సమాజంలో , వ్యక్తులలో డిప్రెషన్ ను అధిగమించి మానసిక స్థైర్యం పెంపొందించేలా కృషి చేశారు. అత్యంత క్లిష్టతరమైన మానసిక శాస్త్ర అంశాలను సామాన్యులకు సైతం అవగత మయ్యేలా వివరించడం ఆయనకు మాత్రమే సాధ్యం అన్నట్లుగా ఆయన ప్రసంగాలు ఉండేవి. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు భర్తీ చేయలేనిదంటూ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పట్టాభిరాం అంత్యక్రియలు బుధవారం జరగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# రెంటపాళ్ల కేసు.. వైఎస్ జగన్‌పై విచారణకు హైకోర్టు స్టే




**అమరావతి, జూలై 1 (వార్తాప్రభ) :** రెంటపాళ్ల కేసులో పోలీసులకు, కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్ జగన్ విచారణకు ఏపీ హైకోర్టు స్టే విధించింది. ఈ కేసులో తదుపరి చర్యలన్నింటిని నిలిపివేస్తూ మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రాజకీయ ప్రతీకారంతోనే తనపై కేసు పెట్టారంటూ వైఎస్ జగన్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది కౌంటర్ దాఖలుకు ఏజీ రెండు వారాల గడువు కోరగా.. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. మంగళవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిగింది.

**క్వాష్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఎఫ్ఐఆర్ ఇన్ఫర్మేషన్ సరిపోతుంది కదా?.. ఏజీతో హైకోర్టు బెంచ్**

వాదనలు వినిపించడానికి అవకాశం ఇవ్వాలి: జడ్జితో జగన్ లాయర్

వాదనలు వినాల్సిన అవసరం లేదు: జడ్జితో అడ్వొకేట్ జనరల్

సంఘటన తర్వాత నాలుగు రోజుల తర్వాత వీడియో విడుదల చేశారు: : జగన్ లాయర్

సోషల్ మీడియాలో డౌన్‌లోడ్ చేశామని ఎస్ఐ చెప్పారు: జగన్ లాయర్

ఏఐతో ఏదైనా సృష్టించగలిగే అవకాశం ఉంది కదా: జగన్ లాయర్

కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇవ్వండి: జడ్జితో అడ్వొకేట్ జనరల్

ఆధారాలు ఉన్నా ఇంకా సమయం దేనికి?: జగన్ లాయర్

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామ పర్యటనకు వెళ్తుండగా.. వైఎస్సార్‌సీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తూ మరణించాడు. అయితే జగన్ కాన్వాయ్ కారణంగానే సింగయ్య మరణించాడంటూ నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలంటూ వైఎస్ జగన్‌తో పాటు పలువురు ఆయన వ్యక్తిగత కార్యదర్శి, వైఎస్సార్‌సీపీ నేతలూ క్వాష్ పిటిషన్లు వేయగా.. వాటన్నింటిని కలిపే హైకోర్టు విచారణ జరుపుతోంది. గత విచారణ సందర్భంగా.. సింగయ్య మృతికి వైఎస్ జగన్ కారకులు ఎలా అవుతారంటూ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "కారు ప్రమాదం జరిగితే కారులో ఉన్నవాళ్లపై ఎలా కేసు పెడతారు?. ప్రమాదానికి ప్రయాణికులను ఎలా బాధ్యుల్ని చేస్తారు?. అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ కుంభమేళాలో తొక్కిసలాట ఘటన జరిగింది కదా" అని హైకోర్టు వ్యాఖ్యానించింది. నేటి విచారణలో జగన్ విచారణపై ఏకంగా స్టే విధించడం గమనార్హం.

# ఏడాదిలో 75 శాతం హామీలు నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం మాది : మంత్రి కొలుసు పార్ధసారధి

- ఆగిరపల్లి మండలంలో 9425 మందికి గాను, సుమారు, రూ.4,12,9,950,కోట్ల పింఛన్లు పంపిణీ



**ఆగిరపల్లి,జూలై 1 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా ఆగిరిపల్లి లో సచివాలయ సిబ్బంది తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా కొందరు లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి మంత్రి పించన్ సొమ్ము అందజేశారు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పెంచి అందచేస్తున్నామని అన్నారు రాష్ట్రంలో 65 లక్షల మంది కి ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా అందిస్తున్నామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరపల్లి మండలం చొప్పర మెట్ల గ్రామంలో ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పెన్షన్ మొత్తాన్ని 2 వేల నుండి 3 వేల రూపాయలకు పెంచడానికి గత ప్రభుత్వానికి 5 సంవత్సరాల సమయం పడితే తాము 10 రోజుల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచామన్నారు. ప్రతీ నెల మొదటి తేదీనే మొత్తం పెన్షనర్ల అందరికి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందించడం జరుగుతుందని, ఆ సమయంలో ఇంట్లో లేని వారికి 2వ తేదీన పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ఆగిరపల్లి మండలంలో 9,425 మందికి గాను రూ.4,12,9,950,కోట్ల అందిస్తున్న ప్రభుత్వం మాది అన్నారు. 1 తేది ఆదివారం వస్తే ఒకరోజు ముందే భారత దేశంలో ముందుగా పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు ప్రజలందరూ కూటమి సభ్యులతో చారిత్రాత్మక విజయాన్ని అందించారని, ఆ విజయాన్ని బాధ్యతగా భావించి ప్రజల ఆకాంక్షల మేరకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసినప్పుడికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వ మాది అన్నారు ఎన్ని ఇబ్బందులు ఉన్న 1 తేది ఉదయం 5 గంటలకే వృద్ధప్య పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం మాది అన్నారు రానున్న 5 సంవత్సరాల్లో చింతలపూడి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి సమస్యను తీరుస్తామని ఇల్లు లేని ప్రతీ నిరుపేదలకు రానున్న 5 ఏళ్లలో పక్కా ఇళ్లు కట్టించే భాద్యత కూటమి ప్రభుత్వానిదని అన్నారు పేదవాడికి ఏ సమస్య వచ్చినా నేరుగా నా దగ్గరకు వచ్చి పని చేయించుకోచ్చుని మధ్యవర్తిత్వం దళారీలకు తావులేదని తెలిపారు మండలంలో భూ సమస్యల పరిష్కారానికి ఆర్డీఓ లతో ప్రత్యేక సమీక్ష ఏర్పాటు చేస్తానని మండలంలో భూ సమస్యలు చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. వీటి కోసం జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ లతో ప్రత్యేక వేదిక ఏర్పాటుచేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆగిరపల్లి మండలంలో డ్రైనేజ్, రోడ్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని మంత్రి చెప్పారు.శోభనాశల స్వామివారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రి వెంట మండల అభివృద్ధి అధికారి,ఇతర ప్రభుత్వ అధికారులు , తెలుగుదేశం కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్‌ను ఓడించి తీరాలి

## – పార్లమెంట్ సభ్యులు ఒవైసీ సంచలన పిలుపు



**హైదరాబాద్, జూలై 1 (వార్తాప్రభ) :** వక్ఫ్ బోర్డు విషయంలో కేంద్రం వైఖరిపై ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టాన్ని వైసీపీ పార్టీ నిర్మోహమాటంగా వ్యతిరేకించింది. కానీ టీడీపీ, జనసేన పార్టీలు మద్దతిచ్చాయి. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు తప్పకుండా బుద్ధి చెప్పాలన్నారు. ఓడించి తీరాలని ఒవైసీ పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో అడ్డగోలుగా వక్ఫ్ చట్టం అమలు చేశారని మండిపడ్డారు. ఏపీలో ముస్లిం హక్కులను చంద్రబాబు, పవన్ కల్యాణ్ కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వీరి మోసపూరిత మాటలను ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. పదే పదే చంద్రబాబు అమరావతి జపం చేస్తున్నారు. ఎందుకు పనుల్లో వేగం పెంచడం లేదని ప్రశ్నించారు. ఇలాంటి వారికి స్థానిక ఎన్నికల నుంచి ఓటు రుచి చూపించాలని కోరారు.

# నా చేతులతో పింఛను ఇవ్వడం....నాకెంతో సంతృప్తినిస్తోంది

## - ఉదయాన్నే వృద్ధులకు పింఛన్ పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, జూలై 1 (వార్తాప్రభ) :** శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం ఉమిలాడ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారు అచ్చెన్నాయుడు మంగళవారం ఉదయాన్నే పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు మంత్రి స్వయంగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ ఫథకాలు సంతృప్తినిస్తున్నాయని, ప్రతినెల ఉదయాన్నే ఇంటికి తెచ్చి ఇవ్వడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

**పేదల పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33 వేల కోట్లు కూటమి ప్రభుత్వం అందచేస్తుంది..** నియోజకవర్గంలో పేదల సేవలో పేరిట నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పేదల పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33, వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ప్రతి నెలా 63 లక్షల మందికి 28 రకాల పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. పొరుగు రాష్ట్రాలలో ఇంత మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదని, మన రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమంగా నిలుస్తోందని చెప్పారు. పేదలకు భరోసా ఇచ్చే కార్యక్రమంలో స్వయంగా పాల్గొని పింఛను ఇవ్వడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని, అందుకే ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నానని తెలిపారు. ప్రజల స్థితిగతులు, సాధకబాధలు తెలుసుకోవడంతో పాటు, నా చేతులతో పింఛను ఇవ్వడం....నాకెంతో సంతృప్తినిస్తోందని అన్నారు.

## మోకాళ్ళపై నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు




**తిరువూరు,జూలై 1 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలియపరుస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. కనీస వేతనం 26 000 రూపాయలు ఇవ్వాలని కార్మికులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని లేనియెడల జులై నాలుగో వా తేదీ నుండి రాష్ట్రంలో ఇతర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారని తెలియజేస్తూ ఈరోజు ఇంజనీరింగ్ విభాగంలో అన్ని డిపార్ట్మెంట్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలియపరుస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జులై 4వ తేదీన విజయవాడ తరలి వెళ్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐటియు నాయకులు బి వెంకటేశ్వరావు గారు. మోహన్ వాసు కందుల శ్రీను గోపీచంద్ టి నారాయణ అబ్దుల్ కలాం బాలస్వామి నరసింహారావు లక్ష్మీనారాయణ పి నారాయణ షేక్ బాజీ షేక్ అబ్దుల్ రఫీ సుజాత పావని కిషోర్ మీర్జావలి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ దాసాంజనేయ స్వామి వారికి 108 బిందెల జలాభిషేకం



**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వేమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని హనుమత్ పురి శ్రీ దాసాంజనేయ సహిత శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారి దేవాలయంలో 500 సంవత్సరాల నాటి స్వయంభు శ్రీ దాసాంజనేయ స్వామికి పాడిపంటలు సమృద్ధిగా కలగజేసేందుకు వర్షాలు కురవాలని 108 బిందెల జలాభిషేకాన్ని స్వామి వారికి మొక్కుబడిగా తీర్చడం జరిగింది. వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ ఋతువు ఆషాడ మాసం శుక్లపక్షం మంగళవారం పుబ్బ నక్షత్ర యుక్త శుభలగ్నం నందు పంచామృతాలతో స్వయంభు శ్రీ దాసాంజనేయ స్వామి వారికి తొలుత పూజలు నిర్వహించారు. సమయానికి వర్షాలు కురిపించాలని పాడి పంటలతో పసిడి రాశులతో ప్రతి రైతన్న ఇల్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులు ప్రతి సంవత్సరం ఆనాటి నుండి ఈనాటి వరకు పూజలు చేయటం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పరిసర ప్రాంత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,జూలై 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పెన్షన్ ను శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక పరంగా ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ హామీలను అమలు చేస్తూ. ప్రజల ఆశీర్వాదాలను పొందుతుంది మన కూటమి ప్రభుత్వం. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో భద్రత రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు అమరావతి – పోలవరం అభివృద్ధి కార్యక్రమాలు,ఇవ్వని కూటమి ప్రభుత్వం పాలన విజయానికి నిదర్శనం అని అన్నారు. అలాగే 204 అన్నా క్యాంటీన్లు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4 వేలు ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఫస్ట్ క్లాస్ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లికి వందనం రోడ్లు గుంతలు పూడిక భవిష్యత్తు ప్రణాళికలు, భర్త చనిపోయిన వారికి భాగస్వామి భార్యకు 4 వేలు మెగా డీఎస్సీ నాణ్యమైన కంపెనీల ద్వారా యువతకు భవిష్యత్తు అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## కప్పలదొడ్డి హైస్కూల్లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**పెడన,జూలై 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్ డిపి బాలాజీ మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం రుచి చూసి. విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. మధ్యాహ్నం భోజనం అమలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

## ఇంటింటికి ఎన్ టీ ఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ



**పెనుగంచిప్రోలు, జూలై 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నటువంటి ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలోభాగంగా మంగళవారం ఉదయం నుండి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆదేశాలతో పెనుగంచిప్రోలు గ్రామంలో తూర్పు దళిత వాడలో ( మాలపల్లి ) పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల. రవికుమార్, టీ డి పి. నాయకులు ముళ్లగిరి, నరసయ్య ( హోటల్ ) 1 వ అంగన్వాడీ టీచర్ దామాల. వాణి, వేల్పుల. పూర్ణ తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి - జిల్లా కలెక్టర్ డికె బాలాజీ



**పెడన,జూలై 1 (వార్తాప్రభ) :** జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ క్రింద గుర్తించిన గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం గూడూరు మండలం లేళ్ల గరువు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి గ్రామంలోని మౌలిక సదుపాయాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న నీరు పారిశుధ్యం ఎస్ డబ్ల్యూ పిసి తదితర వివిధ రకాల రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ లేళ్ళ గరువు గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న అంగన్వాడీ కేంద్రాలు ప్రార్థన మందిరాలు ప్రభుత్వ పాఠశాలలలో మంచినీరు ఉందా లేదా మరుగుదొడ్లు ఉన్నాయా లేదా కులాయి నీరు వస్తుందా లేదా చేతులు కడుక్కోవడానికి అందుబాటులో నీటి వసతి ఉందా లేదా తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలు ప్రార్థన మందిరాల వద్ద ఉపాధి హామీ నిధులతో ఇంకుడు గుంతలు కాంపోస్ట్ గుంతలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు సాయి చైతన్యకు సూచించారు. ప్రతి ప్రార్థన మందిరం వద్ద తడి చెత్త పొడి చెత్త బుట్టలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ గ్రామంలో చెత్తచెదారాలను ఇంటింటి నుండి వాహనాల ద్వారా ఎప్పుడెప్పుడు సేకరిస్తున్నారు వివరాలు పంచాయితీ కార్యదర్శి అజయ్ కుమారును కోరగా రెండు రోజులకు ఒకసారి సేకరిస్తున్నామనీ సమాధానం చెప్పారు. వెంటనే అందుకు సంబంధించిన లాగ్ బుక్ రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన చెక్ లిస్ట్ ప్రకారం అన్ని మౌలిక సదుపాయాలు గ్రామంలో ఏర్పాటు చేసేందుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ విషయం చాలా ముఖ్యమైన విషయంగా ఇదివరకే సూచించినప్పటికీ నిదానంగా పనులు జరుగుతుండడం సరైనది కాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కే వీరాస్వామి తనకు ప్రమాదం జరిగి కాలు దెబ్బతిన్నదని 40 శాతం సదరం సర్టిఫికెట్ ఇచ్చారని పింఛను మంజూరు చేయాలని కోరగా ప్రస్తుతం పింఛను మంజూరు చేయాలంటే కొంతకాలం ఆగాలని జిల్లా కలెక్టర్ అతనికి సూచించారు. అలాగే గడ్డిగోపు మంగతాయారమ్మ తన భర్త చనిపోయారని తనకు పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరగా ప్రభుత్వం ప్రకటించినప్పుడు పింఛను కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ రాజ్యలక్ష్మి ఎంపీడీవో కె.వి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజ్ డిఎల్డిఓ పద్మావతి డి ఎల్ పి ఓ రజావుల్లా సర్పంచ్ మానస పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్, ఉపాధ్యాయురాలు తేజ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు డ్వాక్రా వివోఏ వెంకటలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ ఉషశ్రీ పలువురు అంగన్వాడి కార్యకర్తలు డ్వాక్రా మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ పరిశీలించిన కలెక్టరు మహేష్



**అమలాపురం,జూలై 1 (వార్తాప్రభ) :** పేదలకు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా సామాజిక భద్రతతోపాటు గౌరవ ప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక పురపాలక సంఘ 25వ వార్డు 15వ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేస్తున్న వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా ఇంటింటికి పింఛన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. అనంతరం వికలాంగులకు వృద్ధులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో సజావుగా పెన్షన్ల పంపిణీ జరుగుతోందన్నారు స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అను గుణంగా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధానాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో అన్ని కేటగిరీలు కలిపి మొత్తం 4,361 మందికి రూ.1 కోటి 94 లక్షల 72 వేల పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. 25వ వార్డు నందు 193 మందికి రూ. 8,51,500 లు కేటగిరీల వారీగా పంపిణీ జరుగుతోందన్నారు లబ్దిదారులకు పెన్షన్ మొత్తం సరైన విధంగా అందుతుందా లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా,జవాబుదారీ తనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తా న్ని లబ్దిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరిం చారు. పెన్షన్ల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేయడం జరుగు తోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్దిదారులతో మాట్లాడి పెన్షన్లు అందుకో వడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, సమయానికి అందుతోందా? అని అడిగి అభిప్రాయాలు తెలుసు కున్నారు.ఇటీ వల భర్త సామాజిక భద్రతా పింఛను పొందుతూ మరణిస్తే, భార్యకు తదుపరి నెల నుంచే పింఛను అందేలా స్పౌజ్ పింఛన్ కేటగిరీని ప్రవేశ పెట్టారన్నారు. కొన్ని సంద ర్భాలలో ఒకటో తేదీ సెలవు దినం వస్తే ఒకరోజు ముందు గానే పింఛన్లు పంపిణీ చేస్తు న్నామన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు,చేనేత కార్మికులు,గీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు,డప్పు కళాకారులు,హిజ్రాలు, హెచ్ఐవీ బాధి తులు, కళాకారులు వంటి సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ఎన్టీ ఆర్ భరోసా అమలు చేయబ డుతోందన్నారు. సచివాలయ ఇతర ఉద్యో గులతో పింఛన్ల పంపిణీని నిర్వహిస్తున్నార న్నారు.లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తు న్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు నేరుగా పింఛను అందు కోవడం జరుగుతుంద న్నారు. ఒకటో తేదీన ఏదైనా కారణం చేత పింఛను తీసు కోలేని వారికి తదుపరి ఒకటి లేదా రెండు రోజుల్లో మళ్ళీ పంపిణీ చేస్తారని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు. చెల్లించని పింఛన్లకు సంబంధించిన కారణాలను సంక్షేమ సహా యకులు నిర్దేశిత తేదీ లోపు ఆన్లైన్లో నమోదు చేస్తార న్నారు ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ నిర్మల్ కుమార్, డి ఆర్ డి ఏ,పీడీ సాయినాథ్ జయచంద్ర గాంధీ, తదితరులు పాల్గొ న్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకం

● ఏరియా ఆసుపత్రి వైద్యులను సన్మానించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం.



**రామచంద్రపురం,జూలై 1 (వార్తాప్రభ) :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, వారి నిస్వార్థ సేవలు వెలకట్టలేనివని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ తోపాటు పలువురు వైద్యులను మంగళవారం దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ వైద్యవృత్తి అతి పవిత్రమైనదని, దేవుని తర్వాత వైద్యులకే ప్రతి ఒక్కరూ చేతులెత్తి నమస్కరించి గౌరవిస్తారన్నారు. కరోనా మహమ్మారి విపత్కర సమయంలో ఎనలేని సేవలందించిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కరోనా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్లకు ఘన నివాళులు అర్పించారు. ప్రాణదాతలైన వైద్యులపై అక్కడక్కడా దాడులు చేయడం ఏమాత్రం క్షమార్హం కాదన్నారు. సమాజం క్షేమం కోరుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం డాక్టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించుకోవడం మన కనీస బాధ్యత అన్నారు. ఆరోగ్య భారత్, ఆరోగ్యాంధ్రప్రదేశ్ కు వైద్యులే ప్రధాన భూమిక పోషించాలని ఈ సందర్భంగా కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన ఏడాది కాలంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ సేవలను గుర్తించి సత్కరించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంకు, కూటమి నాయకులకు వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రాల పి హెచ్ సి లో జాతీయ డాక్టర్స్ డే




**మైలవరం,జూలై 1 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డా.బొడ్డపాటి దాసు, స్టేట్ అడ్వైజర్ డా.లిల్లెమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సునీల్ , డాక్టర్ అరుణకుమారి లకు మెమొంటో లు అందజేసి శాలువలతో సన్మానించారు.వైద్యులు ప్రాణదాతలని కొనియాడారు.అనంతరం రోగులకు స్వీట్స్, బిస్కట్స్, పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ఎన్టీఆర్ జిల్లా అగ్రగామి

● ప్రభుత్వ వినూత్న విధానాల బాటలో పయనం ● జిల్లాను నెం.1గా నిలిపేందుకు సమష్టిగా అడుగులేద్దాం.. ● మరో నెలన్నర రోజుల్లో ఎ.కొండూరుకు కృష్ణా జలాలు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూలై 1 (వార్తాప్రభ) :** ప్రజా సేవలో ఎన్టీఆర్ జిల్లా ఎప్పుడూ ముందుంటుందని.. ప్రభుత్వ వినూత్న విధానాల బాటలోనే జిల్లా పయనిస్తోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఎ.కొండూరులో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనుల పూర్తికి అధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ అమలవుతోందని.. ఇందులో భాగంగా కిడ్నీ బాధిత తండాలకు కృష్ణా జలాలు ఇచ్చే ప్రాజెక్టును ప్రాధాన్యతగా చేపట్టామని.. సమన్వయం పరంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని, మరో నెలన్నర రోజుల్లో పనులు పూర్తయి, తాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన పైపులైను పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఎ.కొండూరు, తిరువూరు నియోజకవర్గ ప్రాంతాలకు స్వచ్ఛమైన జలాలు అందించనున్నట్లు తెలిపారు. మిగిలిన ప్రాంతాలను వాటర్ గ్రిడ్లో కవర్ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా క్వాంటమ్ వ్యాలీ వస్తోందని.. విప్లవాత్మకంగా వాట్సాప్ గవర్నెన్స్ అమలవుతోందని వివరించారు. ప్రజల నుంచి ఫీడ్బ్యాక్ తీసుకొని ఏవైనా సమస్యలు ఉంటే వెనువెంటనే పరిష్కరించి.. ప్రజాప్రతినిధుల సహకారం, భాగస్వామ్యంతో అత్యంత పారదర్శకంగా పథకాలు, కార్యక్రమాలు అమలుచేయడం జరుగుతోందన్నారు. అధికార యంత్రాంగం, గౌరవ ప్రజాప్రతినిధుల చొరవకు ప్రజలు కూడా తోడై జిల్లాను అన్ని విధాలా నెం.1గా నిలిపేందుకు సమష్టి కృషిచేద్దామని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## ఎన్టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూలై 1 (వార్తాప్రభ) :** పేద ప్రజల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని ఎన్టీఆర్ భరోసా ద్వారా పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, పేదరికం లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి .లక్ష్మీశ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా మంగళ వారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో అధికారులతో కలిసి లబ్దిదారులకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను స్వయంగా కలిసి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. పెద్దాయనా బాగున్నారా.. పెన్షన్ సమాయానికి అందుతోందా?, ఆరోగ్యం ఎలా ఉంది? ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అంటూ లబ్దిదారులను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవకతవకలకు తావులేకుండా అత్యంత పారదర్శకత జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్లవద్దే అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా 2,27,220 మంది లబిద్దారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో అభయ హస్తం కింద 3,047 మంది, వితంతు పెన్షన్ ద్వారా 69,558 మందికి, వృద్ధాప్య పెన్షన్ల ద్వారా 1,05,394 మందికి, విభిన్న ప్రతిభావంతులు 24,008 మందికి, డప్పుకళాకారులు 3,637 మందికి, సింగిల్ ఉమెన్ కింద 8,760 మందితో పాటు వివిధ వర్గాలకు చెందిన వారికి పెన్షన్ల ద్వారా 99 కోట్ల 24 లక్షల 72 వేల 500 రూపాయలు మొత్తాన్ని లబ్దిదారులకు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో తిరువూరు ఆర్డివో కె.మాధురి, డిఆర్డిఏ పిడి నాంచారరావు, స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు..



**కాకినాడ, జూలై 1 (వార్తాప్రభ) :** నిరుపేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.స్థానిక 34వ డివిజన్ బ్యాంక్ పేట నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే నిరుపేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నేడు పెన్షన్ సొమ్మును పెంచి లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, డివిజన్ నాయకులు పొంగా సత్య , బచ్చు కృష్ణ, కటౌట్ శ్రీను, నక్క సూరిబాబు, సత్తిబాబు, పొంగ సత్య, తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కృత్తివెన్ను మండలం నూతన కమిటీ ఏర్పాటు....



**కృత్తివెన్ను,జూలై 1 (వార్తాప్రభ) :** పెడన నియోజవర్గం కృత్తివెన్ను మండలం ఒంటిల్లు లో బొమ్మిశెట్టి శ్రీను అధ్యక్షతన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం జరిగినది ఈ సమావేశంలో నూతన మండల కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా బొమ్మిశెట్టి శ్రీను, ఉపాధ్యక్షులు గా మల్లాడి నాగేశ్వరరావు, కార్యదర్శిగా కొప్పర్తి రమణ రావు, ఉప కార్యదర్శిగా మోకా నాగార్జున, కోశాధికారిగా సీతాల నాగబాబు, మెంబర్స్ గా ఏమని వాసు, శరణం శ్రీను, తోట తాతాజీ, తిరుమాని ఏడుకొండలు, మాజేటి రాంబాబు ఎన్నికయ్యారు సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి 44చట్టాలను నాలుగు కోడలుగా విభజిస్తుందని కార్మికులకు పని గంటలు 12 గంటలు చేసిందని ఈనెల 9 తారీకున దేశవ్యాప్త సమ్మెను కార్మికుల అంతా ఐక్యంగా ఉండి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మలపాటి రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం 12 14 జీవో తెచ్చి కార్మికులకు రావలసిన వెల్ఫేర్ బోర్డు నిధులను నిలుపుదల చేసిందని భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికులకే ఖర్చు చేయాలని సుప్రీంకోర్టు చెప్పిన గత ప్రభుత్వం సొంత ఖర్చులకు వాడుకొందని రాష్ట్రం మొత్తం మీద ఇప్పటివరకు ఉన్న క్లైమ్లకు నిధులు వెంటనే విడుదల చేయాలని కార్మికుల సంక్షేమ బోర్డుని యధాతథంగా కొనసాగించాలని ఈ నెల ఏడవ తారీఖున గుడివాడలో జరిగే జిల్లా మహాసభలో మరియు తొమ్మిదో తారీకు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. నూతనముగా ఎన్నుకోబడిన కృత్తివెన్ను మండలం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ తీర్మానంలో ఈనెల నాలుగో తారీఖు కృత్తివెన్నులో జరిగే విస్తృత సమావేశం, గుడివాడలో జరిగే జిల్లా మహాసభ, తొమ్మిదో తారీఖు జరిగే దేశవ్యాప్తంగా జరిగే సంధ్యను జయప్రదం చేయాలని నూతన కార్యవర్గం తీర్మానించింది. ఈ సమావేశంలో వీరితోపాటు, నరసింహ స్వామి, బొమ్మిశెట్టి వెంకన్న, కనకేంద్రరావు, వివిధ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కలెక్టరేట్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఎన్టీపీసిలో ఏఐ వర్క్ షాప్!!

- భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
- కృత్రిమ మేధస్సు వ్యాపార భవిష్యత్తు సైతం
- టెక్నాలజీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు అప్డేట్ కావాలి
- రామగుండం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ రామగుండం: జూలై 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీపీసిలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కమ్యూనికేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. మంగళవారం ప్రారంభించిన కమ్యూనికేషన్ వర్క్ షాప్ ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిరుబా శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు కమ్యూనికేషన్ వర్క్ షాప్ నేపథ్యాన్ని వివరించారు. భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మయం అని తెలిపారు. కృత్రిమ మేధస్సు వ్యాపార భవిష్యత్తు సైతం అన్నారు. టెక్నాలజీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు అప్డేట్ కావాలి అని సూచించారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎన్నో కీలక అంశాలు ముడిపడి ఉన్నాయని, రోజు వారి పనిని గణనీయంగా సులభతరం చేయగల సత్తా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి ఉన్నది అని, అందుకు సంబంధించిన ఎన్నో డిజిటల్ సాధనాలు ఉన్నాయి అని తెలిపారు. ఈ యొక్క వర్క్ షాప్ లో ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు బిజోయ్ కుమార్, మనోజ్ ఝా తదితరులు పాల్గొన్నారు.



**మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహనరెడ్డి ని మంగళవారం తాడేపల్లి లోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు బొట్లా రామారావు యాదవ్ కలిసి పలు అంశాలు చర్చించిన చిత్రం**

**వార్తా ప్రభ, తాడేపల్లి**

# పుంజుకుంటున్న బొగ్గు ఉత్పత్తి!!

- రక్షణ చర్యలపై నిత్యం అవగాహన
- జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- సిఎస్ఆర్ ద్వారా వివిధ అభివృద్ధి పనులు
- కార్మికుల శ్రేయస్సుకై త్వరలో క్యాత్ లాబ్ సేవలు
- సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 1 (వార్తాప్రభ ప్రతినిధి)**జూన్ మాసం నుండి ఆర్జీవన్ ఏరియా పరిధిలో బొగ్గు ఉత్పత్తి పుంజుకుంటున్నదని ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను క్లుప్తంగా వివరించారు. మంగళవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ..... జూన్ మాసం అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్ గనుల ద్వారా 94 శాతం ఉత్పత్తి, వార్షిక రికార్డు 78 శాతం ఉత్పత్తి చేయడం జరిగింది అని తెలిపారు. రక్షణ చర్యలపై నిత్యం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. సిఎస్ఆర్ ద్వారా వివిధ అభివృద్ధి పనులు నిర్మాణ దశలో ఉన్నాయని, మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం త్వరలోనే పూర్తి అవుతుందని ప్రకటించారు. కార్మికుల శ్రేయస్సుకై త్వరలో క్యాత్ లాబ్ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఎండాకాలంలో నీటి ఎద్దడిని అధిగమించామన్నారు. ఆర్వో ప్లాంట్ల ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తున్నామని అన్నారు. పారదర్శకంగా కార్మికులకు కౌన్సిలింగ్ ద్వారా క్వార్టర్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆర్జీవన్ ఉన్నత అధికారులు ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, రవీందర్ రెడ్డి, చిలుక శ్రీనివాస్, నాగుల వేణు, హనుమంతరావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్స్ డే వేడుకలు!!

- ప్రజా వైద్య సేవలే పరమావధి
- కరోనా కష్టకాలంలో సేవలు డిజాస్టర్ చాలెంజ్
- సమాజ ఆరోగ్యం, శ్రేయస్సు డాక్టర్ల లక్ష్యం
- ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాజు





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 1 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆసుపత్రి సూపర్ఇంటెండెంట్, ఆర్ఎంఓ డాక్టర్ రాజు హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ....... ప్రజా వైద్య సేవలే పరమావధిగా ప్రతి ఒక్క డాక్టర్ తమ విధులను నిర్వహిస్తారని తెలిపారు. కరోనా కష్టకాలంలో చేసిన సేవలు డిజాస్టర్ చాలెంజ్ అని అన్నారు. విపత్తును ఎదుర్కొనే విధంగా సమిష్టి కృషితో ముందుకు సాగినట్లు తెలిపారు. సమాజ ఆరోగ్యం, శ్రేయస్సు డాక్టర్ల లక్ష్యం అని అన్నారు. నైపుణ్యం, కరుణ, అచంచల నిబద్ధతతో సమాజానికి అవిశ్రాంతంగా సేవ చేస్తున్న అంకితభావంతో కూడిన వైద్యులకు ఈ సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా ఘన సత్కారం నిర్వహించారు.

# దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు





**కాప్రా,జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ప్రస్తుత పార్లమెంట్ మెంబర్, దేశ్ కి నేత అయిన అఖిలేష్ యాదవ్ జన్మదిన సందర్భముగా దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ మరియు స్వశక్తులను చేయడములో నిరంతరము అంకితమయిన అనురాగ్ ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాల యందు ప్రత్యేక కేక్ ను కట్ చేసి అనంతరము పోషక విలువలతో కూడిన ఆహార పానీయాలను దివ్యాంగులకు అందచేశారు. అఖిలేష్ యాదవ్, సమాజానికి చేసిన కృషిని మరియు అందరికి సహాయము చేయడములో ఆయన యొక్క నిబద్ధతను ఆదర్శముగా తీసుకోవడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రముఖ హై కోర్ట్ న్యాయ వాది అయిన చింతకుంట శ్రీనివాస్ బాబా తన చరవాణి ద్వారా సందేశమును అందించారు.ఈ సందర్భముగా ప్రస్తుత కాలానికి అనుగుణంగా యువత అఖిలేష్ యాదవ్ వంటి నాయకుల నాయకత్వ లక్షణాలను అన్ని రంగాలలో అంది పుచ్చుకొని తెలుగు రాష్ట్రాలలో ఎదగాలనిఈ సందర్భముగా తెలిపారు.

# పాఠశాల అనుమతి నియమాలు, మార్గదర్శకాలు ఏంటి?!!

- బడిలో ఏ వసతులు, ఎంత మంది ఉండాలి
- క్రీడా మైదానాలకు కావలసిన స్థలం ఎంత
- ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏ స్థాయిలో ఉండాలి
- ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఫీజులు ఎంత చెల్లించాలి
- డైనింగ్ హాల్, టాయిలెట్స్ ఏ సైజులో ఉండాలి
- పాఠశాల సమయం ఎన్ని గంటలు నిర్వహించాలి
- వివరాలు కోరుతూ ఎంఈఓకు ఆర్టిఐ పిటిషన్
- నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రైవేట్ పాఠశాలల అనుమతి నియమాలు, మార్గదర్శకాలు ఏంటి? అని వివరాల కోసం నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ రామగుండం ఎంఈఓకు ఆర్టిఐ పిటిషన్ అందించారు. ఈ మేరకు మంగళవారం తన కార్యాలయంలో కలిసి ఆర్టిఐ ద్వారా వివిధ ప్రశ్నలకు సంబంధించిన వివరాల కోసం ఆర్టిఐ దరఖాస్తు చేసినట్లు పేర్కొన్నారు. బడిలో ఏ వసతులు, క్లాసులో ఎంత మంది విద్యార్థుల సంఖ్య ఉండాలి, క్రీడా మైదానాలకు కావలసిన స్థలం ఎంత, ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏ స్థాయిలో ఉండాలి, ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఫీజులు ఎంత చెల్లించాలి, డైనింగ్ హాల్, టాయిలెట్స్ ఏ సైజులో ఉండాలి, పాఠశాల సమయం ఎన్ని గంటలు నిర్వహించాలి అని ఆర్టిఐ పిటిషనులో కోరినట్లు తెలిపారు. అలాగే గోదావరిఖని పరిశ్రమ ప్రాంతంలోని అనుమతులు లేని స్కూళ్లను సీజ్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలలను నెలకి ఒకసారి తనిఖీ చేసి నియమ నిబంధనలను కఠిన తరం చేయాలి అని డిమాండ్ చేశారు. లేనియెడల

# సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీ అభివృద్ధి సాధ్యం

### బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూలై 1 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో, 130-సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో ఇటీవల ఏర్పాటైన పాండు బస్తీ సంక్షేమ సంఘం సభ్యులు, కార్పొరేటర్ శ్రీ సురేష్ రెడ్డి నేతృత్వంలో, బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒక్కొక్కడి కృషికి మించినది సమిష్టి కృషి అని, సంక్షేమ సంఘాల ఐక్యత, సహకారంతోనే కాలనీల్లో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సంఘం సభ్యులు పరస్పర సమన్వయంతో పని చేస్తే అనేక అభివృద్ధి పనులను సులభంగా నెరవేర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం, నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పర మీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీపతి సతీష్ కుమార్, కమ్మిలి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు తమ్మిశెట్టి వరలక్ష్మి, మనుపడి సుకన్య, శ్రీశైలం యాదవ్, మహేష్, పాలేకర్ సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు బేతల రవీందర్, ఎం.డి. షాకీర్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## ఆర్.ఎఫ్.సి.ఎల్. యూనిట్ హెడ్‌గా రాజీవ్ ఖుల్బే!!

### అధికారికంగా బాధ్యతలు స్వీకరణ




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 1 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆర్.ఎఫ్.సి.ఎల్. యూనిట్ హెడ్‌గా రాజీవ్ ఖుల్బే మంగళవారం అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం ఎరువుల కర్మాగారం కార్యాలయం నుండి ప్రకటనలో వివరాలను వెల్లడించారు. విశేష అనుభవం కలిగిన అధికారిగా, ది బెస్ట్ ట్రాక్ రికార్డ్ ఉన్న నేపథ్యంలో ఈ యొక్క పదవికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. బాధ్యతలు అనంతరం ఎరువుల కర్మాగారం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు తమ కొత్త బాసుకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారు.

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,జులై 1 (వార్తాప్రభ):**తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు .కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు.ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్,డాక్టర్ ఉమాదీపిక,డాక్టర్ జోష్ణ, లమదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి,కొండల్ రెడ్డి, సుభాష్,మహేష్ చారీ,తుకారాం,పెంటయ్య,గౌత,కృష్ణ, షైబాజ్,ముంతాజ్ బేగం, మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన ప్రెసిడెంట్ ఖాజాబాబా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ ఖాజాబాబా ఆధ్వర్యంలో.బీడీసీర్. రైల్వే వైద్యుడు రాజేందర్ కుమార్ డి ఎం ఓ. ను పూలబొకే ఇచ్చి శాల తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, శంకర్ అన్ని డిపార్టుమెంటుల ఎంప్లాయిస్ పాల్గొన్నారు

## ఈ ఆర్ పి సిబ్బంది బదిలీల ప్రక్రియ

**కామారెడ్డి,జూలై 01.:(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి జిల్లాలో సెర్ప్ మరియు డిఆర్డిఏ సిబ్బంది బదిలీలు ప్రక్రియ లో భాగంగా ఈరోజు నిజామాబాద్ నుండి ఇద్దరు డిపిఎంలు శ్రీనివాస్ మరియు సాయిలు, నిర్మల్ జిల్లా నుండి వచ్చిన శోభారాణి, సిద్దిపేట జిల్లా నుండి వచ్చిన రాజయ్య మరియు కామారెడ్డి జిల్లాలో ఇదివరకు పనిచేస్తున్న సురేష్ కుమార్ లు జాయిన్ కావడం జరిగింది. అందరు డిపిఎంలను తీసుకొని డిఆర్డిఓ కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్లి అందర్నీ పరిచయం చేయడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన డిపిఎంలు అన్ని అంశాల్లో మోడల్ గా ఉండాలని, అంకితభావంతో పనిచేయాలని నూతనంగా వచ్చిన డి.పి.యం లకు సూచించడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఏపీ డి మేడం, జిల్లా సమైక్య ప్రతినిధులు, ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది మరియు జిల్లా యూనియన్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎడిటోరియల్

## క్వాంటం వాలీ...బాబు లోకేష్ సూపర్ హిట్టేనా ?

ఏపీలో క్వాంటం వాలీ అన్న ఆలోచనతో చంద్రబాబు లోకేష్ ఇద్దరూ సూపర్ హిట్ అయ్యారా. దేశంలోనే కాదు ఏకంగా దక్షిణాసియాలోనే క్వాంటం వాలీ అన్నది ఎక్కడా లేదు. అలా క్రెడిట్ మొత్తం ఏపీ కొట్టేసింది. దీనినే విజన్ అంటారు.ఒకనాడు ఉమ్మడి ఏపీలో ఐటీ పేరు జపించి హైటెక్ బాబుగా పేరు గడించిన చంద్రబాబు విభజన ఏపీలో మరో ఐకాన్ లాంటి ప్రాజెక్ట్ తో శాశ్వత కీర్తిని ఆర్జించేందుకు చూస్తున్నారు. ఈసారి లోకేష్ సైతం కలిసి రావడంతో క్వాంటం వాలీ రూపుదిద్దుకుంది. అమరావతిలో క్వాంటం వాలీ ఏర్పాటు కోసం విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నిర్వహించిన జాతీయ వర్క్ షాప్ సైతం గ్రాండ్ సక్సెస్ అయింది.ఇక ఈ సభలో చంద్రబాబు లోకేష్ చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అంతే కాదు దృశ్య మాధ్యమం ద్వారా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సైతం ఏపీ స్ఫూర్తిని మెచ్చుకున్నారు. దిగ్గజ ఐటీ సంస్థల నిర్వాహకులు ఈ వర్క్ షాప్ కి హాజరు కావడంతో అనుకున్న దాని కంటే పెద్ద సక్సెస్ అయింది.ఇక అమరావతి కేంద్రంగా 2026 జనవరి 1 నుంచి క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు కొనసాగుతాయని చంద్రబాబునాయుడు ప్రకటించారు. క్వాంటం శాటిలైట్ ఆవిష్కరణలతో సరికొత్త సాంకేతికతకు రాష్ట్ర ప్రభుత్వం నాంది పలుకుతుందని చెప్పారు. రాష్ట్రంలో క్వాంటం కంప్యూటింగ్‌ను విశేషంగా ప్రోత్సాహిస్తామని తెలిపారు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు ఇచ్చారుదక్షిణాసియాలోనే మొదటి క్వాంటమ్ వ్యాలీ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు అవుతోందని నారా లోకేష్ తెలిపారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అధికంగా వస్తాయని ఆయన చెప్పడం విశేషం. అత్యాధునిక సదుపాయాలతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు అవుతోందని తెలిపారు. దీని ద్వారా లక్షకు పైగా ఉద్యోగాలు సమాచార సాంకేతిక రంగం ఐటీలో లభిస్తాయని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు. అలాగే అంకుర పరిశ్రమలకు, వినూత్న ఆలోచనలకు క్వాంటమ్ వ్యాలీ పార్క్ వేదికగా ఆయన అభివర్ణించారు.దేశంలోనే తొలిసారిగా అమరావతిలో క్వాంటం సాంకేతికతను ఆవిష్కరించడం విశేష పరిణామమని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ చెప్పుకొచ్చారు. ఇక చూస్తే ఉమ్మడి ఏపీలో ఐటీ టెక్నాలజీ ఎంత విప్లవాన్ని సాధించిందో విభజన ఏపీకి క్వాంటం వాలీ అంతటి సాంకేతిక విప్లవం తెస్తుందని అంటున్నారు.అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటం వాలీ ద్వారా పరిశోధకులు, సైంటిస్టులు, ఇంజనీర్లు పెద్ద ఎత్తున వస్తారని అంటున్నారు. కొత్తగా పరిశ్రమలు పెట్టే వారికి క్వాంటం వాలీ పార్క్ ఒక గేట్ వే గా మారుతుందని అంటున్నారు. ఇక ఈ వర్క్ షాప్ కి ఐబీఎం,టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, లార్సన్ అండ్ టుబ్రో వంటి అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు హాజరు కావడం శుభ పరిణామమని అంటున్నారు. అలాగే ఐఐటి మద్రాస్ తో పాటు ఇతర కీలక విద్యా సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్న ఈ వర్క్ షాప్ ఏపీలో క్వాంటం వాలీ పైన అంచనాలను పెంచేసింది. ఏపీలో బాబు మార్క్ విజన్ ఏమిటి అంటే క్వాంటం వాలీని భవిష్యత్తు తరం చూపిస్తుంది అని అంటున్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**మచిలీపట్నం జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మండలం కానూరు పంచాయితీ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) ఆధ్వర్యం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ఇంటి ఇంటికి పెన్షన్ పంపిణి కార్యక్రమం కానూరు గ్రామంలో ఉదయం 6.30 గంటల నుంచి ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కానూరు గ్రామంనకు 439 పెన్షన్లకు గాను 20.13 లక్షల రూపాయలను కానూరు గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. తెల్లవారుజామునే పెన్షన్సు పంపిణీ కార్యక్రమంలో నిర్వహించినందుకు కానూరు ప్రజలు హర్షం వ్యక్తం చేసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర రావు ,జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , చెక్క ఏడుకొండలు , బొమ్మిడి పెద ఏడుకొండలు ,పీత రాము ,బొలిశెట్టి నాని , వంక కాశీ, జొన్నల నాగమల్లేశ్వరి రావు , సిద్దిరెడ్డి పాండురంగారావు , జొన్నల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విలువైనది చదువే



చదువుకోండి శ్రద్ధగా
మసలుకోండి బుద్ధిగా
ఉన్నతంగా బ్రతుకులో
ఎదిగిపోండి జగతిలో
చదువే ఆధారం
జీవితాన అవకాశం
ఆకాశం హద్దుగా
వాడుకోండి చక్కగా
చదువు లేని జీవితం

చమురు లేని దీపమే
తెలుసుకోండి ఈ నిజం
త్వరపడండి వేగిరమే
అభివృద్ధికి మార్గం
భవిష్యత్తుకు దుర్గం
శ్రేష్టమైనది చదువే
చదువుకుంటే విలువే

**గద్వాల సోమన్న,**
9966414580

# ఇంద్రకీలాద్రి పై కన్నుల పండుగగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం'





**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి ప్రత్యేకతను పూజారులు భక్తులకు వివరించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కారణ జన్ముడు. తారకాసుర సంహారం కోసం జన్మించినవాడు. సుబ్రహ్మణ్య ఆరాధన వలన మానవులకు శక్తి యుక్తులు సమకూరుతాయిని విశ్వాసం.సుబ్రహ్మణ్యేశ్వరుడు సర్పరూపుడు కావడంవల్ల, సర్పగ్రహాలైన రాహుకేతువులు సుబ్రహ్మణ్య స్వామి ఆధీనంలో ఉంటారని, అందువల్ల సుబ్రహ్మణ్య ఆరాధనం, సుబ్రహ్మణ్య పూజ సర్వ శుభాలనిచ్చి, రాహుకేతు దోషాలకు కూడా పరిహారంగా భావించబడుతోందని పురాణోక్తి. అని పూజారులు వివరించారు.షష్టి నాడు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం జరిపించడం, వీక్షించడం వలన అవివాహితులకు వివాహ సంబంధ ఆటంకాలు తొలగి వివాహాలు జరిగి, సత్సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతున్నారు. విశిష్టమైన ఇంద్రకీలాద్రి క్షేత్రంలో షష్టి రోజున సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిపించిన వారికి సత్సంతాన ప్రాప్తి, రాబోయే తరాలవారికి కూడా సంతానలేమి లేకుండా వంశాభివృద్ధి జరుగుతుందని భక్తుల విశ్వాసం.షష్టిని పురస్కరించుకుని మంగళ వారం ఉదయం మంగళవాయిద్యములు, వేదపండితుల మంత్రోచ్చారణాల నడుమ శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం శాస్త్రోక్తముగా నిర్వహించారు. ఈ సేవలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.కె. శీనానాయక్ పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పూజలో పాల్గొని, శ్రీ వల్లీ దేవసేన సమేత స్వామివార్ల కళ్యాణం తిలకించారు.

# పెన్షన్లు పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల పెన్షన్ల పంపిణీలను సత్వరమే పూర్తి చెయ్యాలని అని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు . మంగళవారం ఉదయం 43వ డివిజన్ వాటర్ ఊర్మిళ సుబ్బారావు నగర్, హెచ్ బి కాలనీ ప్రాంతాలన్నీ పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు స్వయంగా తామే ఆధార్ కార్డు , రియల్ టైం బెనిఫిషరీ ఐడెంటిఫికేషన్ సిస్టం యాప్ లో పరిశీలించి పెన్షన్ నగదు అందజేశారు. వారితో మాట్లాడి ప్రతి నెల సరైన సమయానికి పెన్షన్ అందుతుందా లేదా, ఎంత పెన్షన్ అందుతుంది వంటి విషయాలపై అర తీశారు. ఊర్మిళ సుబ్బారావు నగర్ పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ పనులను వేగవంతం చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని పనులు చేసేటప్పుడు ట్రాఫిక్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రైన్ల లో మురుగుపారుదల నిరంతరాయంగా జరిగేటట్టు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. తదుపరి హెచ్ బి కాలనీ అన్న క్యాంటీన్ ను పరిశీలించి, కిచెన్ శుభ్రత ఆహార నాణ్యత మరుగుదొడ్ల నిర్వహణ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్ , సిబ్బంది పాల్గొన్నారు.

# కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వ డివిజన్ లో డ్వాక్రా సంఘ సభ్యలకు

### టిడిపి నాయకుడు నాదెండ్ల రాజేష్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు






**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాలోని అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాల్లో వున్న మహిళలకు కుటీర పరిశ్రమలపై అవగాహన కార్యక్రమల ద్వారా స్వయం ఉపాధి కల్పించేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని ఎన్.ఐ.ఆర్.డి. ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ, టిడిపి నాయకుడు గద్దెక్రాంతి అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ దిశా నిర్ధేశం మేరకు తూర్పు నియోజకవర్గం 11వ డివిజన్ తెలుగుదేశం నాయకుడు నాదెండ్ల రాజేష్ రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం కనకమేడ రవీంద్ర కుమార్ కమ్యూనిటీ హాల్ లో 9 స్లం సమాఖ్యల ఫెడరేషన్ (ఎస్.ఎల్.ఎఫ్) లో వున్న డ్వాక్రా సంఘ సభ్యులకు కేశినేని ఫౌండేషన్ ద్వారా కుటీర పరిశ్రమలపై అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. డ్వాక్రా మహిళలకు ఆసక్తి వున్న కుటీర పరిశ్రమల వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి నాయకుడు గద్దెక్రాంతి, ఎన్.ఐ.ఆర్.డి. ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ వర్మ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్న సీఎం చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో గ్రామ,పట్టణాల పరిపూర్ణ వికాసం కోసం, తద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, కుటీర పరిశ్రమలైన బ్యూటీషియన్స్ కోర్స్, మగ్గం వర్క్స్ , కుట్టు మిషన్, ఇస్తారాకుల తయారీ , కాటన్ బ్యాగ్స్, పేపర్ బ్యాగ్స్, సోలార్ రూఫ్ టాప్ , సోలార్ డ్రైయర్లు, ప్యాకింగ్ మిషన్ వంటి వాటిల్లో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపీ కేశినేని శివనాథ్ శిక్షణ ఇప్పిస్తారని తెలియజేశారు.అందరి అనుకూలంగా వుండే ప్రదేశంలో కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి , ఈ సెంటర్స్ లో మహిళలకు కావాల్సిన స్కిల్ డెవలప్ మెంట్ , కుటీర పరిశ్రమలపై శిక్షణ కార్యక్రమాలు ఇస్తారని తెలిపారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ విషయంలో కూడా కేశినేని ఫౌండేషన్ సహాయం అందిస్తుందన్నారు. టిడిపి యువనాయకుడు గద్దె క్రాంతి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడా మహిళలకు అండగా ఉంటుందన్నారు. ఆస్తిలో సమాన హక్కు ఎన్టీఆర్ కల్పించారని, దాని కొనసాగింపుగా చంద్రబాబు నాయుడు మహిళలను ఆర్థికంగా చైతన్యవంతం చేసేందుకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేశారన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మహిళల అభ్యున్నతికి అధికంగా ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు.. కేశినేని ఫౌండేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారన్నారు. మహిళలకు పచ్చళ్ల తయారీ, జ్యూట్ బ్యాగులు తయారీ, కుట్టు శిక్షణ వంటి పలు నైపుణ్యాలు కేశినేని ఫౌండేషన్ ద్వారా అందించేందుకు ఎంపీ కేశినేని చిన్ని అన్ని రకాల ఏర్పాట్లు చేశారన్నారు. ఈ అవకాశాన్ని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, డ్వాక్రా సంఘాల జిల్లా అర్బన్ అధ్యక్షురాలు కె.మీనాక్షి, తూర్పు నియోజకవర్గ సి.డి.వో ఉమామహేశ్వరి, సి.వో ప్రసాద్, ఎస్.ఎల్.ఎఫ్. ఓ.బిలతో పాటు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా ఇబ్రహీంపట్నం వైద్యాధికారికి సత్కారం



**ఇబ్రహీంపట్నం, జూలై 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** డాక్టర్స్ డే సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఫర్వీన్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ కొండపల్లి ఇండస్ట్రియల్ పార్క్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువైనవి కేవలం ప్రాణాలు మాత్రమే అని వాటిని కాపాడే వైద్యులు దేవుళ్ళతో సమానమని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేగళ్ల రఘునాథ రెడ్డి, కార్యదర్శి ఎ.సురేష్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు బి.కృష్ణారెడ్డి, ఎన్.బుల్లిరాజు చౌదరి, చనమోలు వెంకటేశ్వరరావు, ఎ.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నో రీజనల్ డైరెక్టర్ గా డాక్టర్ కె సుమలత భాధ్యతలు స్వీకారం

### భాధ్యతలు అప్పగించిన పూర్వ రీజనల్ డైరెక్టర్ డి ఆర్ శర్మ




**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ గాడాక్టర్ కె. సుమలత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న రీజినల్ డైరెక్టర్ డాక్టర్‌డి ఆర్ శర్మ సోమవారం పదవి విరమణ చేశారు. గతంలో డాక్టర్ సుమలత విజయవాడ ప్రాంతీయ కేంద్రానికి2019 అక్టోబర్ నుంచి 2024 ఫిబ్రవరి వరకు రీజినల్ డైరెక్టర్ గా పని చేశారు. రీజనల్ డైరెక్టర్ గా పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ కేంద్రం పరిధిలోని విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తామని, అలాగే దూరవిద్యను ఎక్కువ మందికి చేరువ చేయనున్నట్లు తెలిపారు. ప్రాంతీయ కేంద్రం పరిధిలో అధ్యయన కేంద్రాలు లేనటువంటి జిల్లాలలో నూతన అద్యయన్ కేంద్రాలను ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తామన్నారు. పలు నూతన కోర్సులను ఆయ అధ్యనా కేంద్రాలలో ప్రవేశ పెట్టేందుకుచర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన సుమలతకు డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ ప్రసాద్ బాబు,శరత్ చంద్ర, అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ మమత, డిప్యూటీ రిజిస్ట్రార్ బాలచందర్, ఇగ్నో సిబ్బంది అభినందనలు తెలిపారు.

## విజయవాడ బ్రాండ్ ఇమేజ్ పోటీల టైటిల్ ఎంపిక కమిటీ సమావేశం



**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల కు ప్రజల నుంచి వచ్చిన స్పందనల ద్వారా టైటిల్ ను ఎంపిక చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశా ఏర్పాటు చేశారు.చైర్మన్గా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్ ఎం, ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్, ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ను సభ్యులుగా, డిస్టిక్ ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సభ్యుడు, కన్వర్గా నియమించగా, అందులో భాగంగా విజయవాడ నగర పాలకు సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులందరూ వచ్చిన 229 పోటీ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి ఒక్కరూ టాప్ 10 ఎంపిక చేయాలని, వచ్చిన దరఖాస్తులే కాకుండా వినూత్నంగా ఉన్న ఆలోచనలకు కూడా స్వాగతించాలని కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరూ విజయవాడ ఖ్యాతిని పెంచే బ్రాండ్ ఇమేజ్ టైటిల్ను వినూత్నమైన పద్ధతిలో ఆధ్యాత్మికం, పర్యాటకం, నదులను దృష్టిలో పెట్టుకొని మరో టాప్ 10 తో నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా వారు ఎంపిక చేసేటప్పుడు, బ్రాండ్ ఇమేజ్ లలో ప్రస్తుతం ఇతర ప్రదేశాలకు ఆ పేరు లేకుండా చూసుకోవాలని సూచించారు. తదుపరి సమావేశానికి ప్రతి ఒక్కరూ వచ్చిన టాప్ 10, సూచించిన టాప్ 10 లో 5 సెలెక్ట్ చేసి, కలెక్టర్ కి నివేదికను సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ ఏ. శ్రీ శిల్ప, అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్ నటరాజన్ షణ్ముగం , ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి, ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ భాస్కరరావు, డిస్టిక్ ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్స్ కే వి రమణ రావు, మోహన్ పాల్గొన్నారు.

## వారాహి నవరాత్రుల (గుప్త నవరాత్రులు)సందర్భంగా ప్రత్యేక పూజలు





**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ వారాహి మాతను సప్త మాతృకలలో మరియు దశ మహావిద్యలలో ఒకరిగా కొలుస్తారు. శ్రీ వారాహి అమ్మవారిని పూజించుట వలన ప్రతికూలత, చెడు దృష్టి, అనారోగ్యం, ప్రమాదాలు మరియు చెడు కర్మల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. శ్రీ అమ్మవారు సస్య దేవతగా కూడా కొనియాడబడుతున్నారు. శ్రీ వారాహి అమ్మవారిని పూజించుట ద్వారా సకాలములో పంటలు సమృద్ధిగా పండి రైతులు భక్తులు సుఖ సంతోషములతో వర్ధిల్లెదరని పురాణముల ఉవాచ.ఇంద్రకీలాద్రి పై లోక కళ్యాణార్ధం యాగశాలలో పంచ వారాహి మంత్రములతో శ్రీ అమ్మవారి జప, తర్పణ, హోమములు ఘనంగా జరుగుతున్నాయి.వారాహి నవరాత్రులు సందర్భంగా ఈరోజు ఉదయం శ్రీ అమ్మవారికి పంచ వారాహి మంత్రములతో జపములు, హోమములు (యాగశాలలో) శాస్త్రోక్తంగా ఏకాంతసేవలు గా నిర్వహించారు.ఈ నెల 4తేదీన శుక్రవారం ఉదయము "పూర్ణాహుతి". వారాహి నవరాత్రి ఉత్సవములు సమాప్తి కార్యక్రమం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ తెలిపారు.

# విద్యాసేవాదాత వడ్డి సురేష్ కుమార్ దంపతులకు విద్యాంజలి స్కూల్ వారి ఘన సత్కారం

**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీసాయి సత్సంగసేవా సమితి,మేకా కృష్ణ శేఖర్, విజయ్ ఆధ్వర్యంలో చిట్టినగర్ లో గల నగరాల సీతమహాలక్ష్మి అమ్మవార్ల కల్యాణమండపం లో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచిత పంపిణీ జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధి, దాత వడ్డి సురేష్ కుమార్ 10వేల మంది విద్యార్థులకు 2లక్షల రూపాయలవిలువ గల పుస్తకాలు పంపిణీ చేసారు. విజయవాడ వన్ టౌన్ లో ఉన్న 25 స్కూల్స్ విద్యార్థులు ఈ ప్రయోజనాన్ని పొందినట్లు సంస్థ ఫౌండర్ మేకా శేఖర్ తెలియజేశారు. ఈ బృహత్తర కార్యమానికి సహకరించిన విద్యాసేవా దాత వడ్డి సురేష్ కుమార్ ని శ్రీవిద్యాంజలి డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. సమాజానికి వడ్డి సురేష్ కుమార్ స్ఫూర్తిదాయకమని పుప్పాల శ్రీనివాసరావు ప్రశ%శీ%శించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిధి



గా పాల్గొన్న అడ్వకేట్ పిల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మహత్తర కార్యక్రమం వల్ల ఎంతో మంది విద్యార్థులకు విద్యాసేవ అందించిన సురేష్ కుమార్ సహాయం చాలా గొప్పదని కొనియాడారు. అనంతరం మేకాశేఖర్ , విజయ్ కలిసి వడ్డి సురేష్ కుమార్ దంపతులకు పాదాభివందనం చేసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ లోగల 25 పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సెయింట్ తెరెస్సా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి నాగలత,కే బి టాలెంట్ స్కూల్ అధినేత శ్రీ ఖాదర్ బాషా, హిందీ పండితులు దేవరాజు, సన్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, ఎస్ ఎస్ ఎస్ బి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి శ్యామల , ఎస్ ఎమ్ ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ జిలాని తదితరులు పాల్గొని వడ్డి సురేష్ కుమార్ సేవలను కొనియాడారు.

## టీడీపీకి కమిట్ మెంట్ ఉన్న కార్యకర్తలు ఉన్నారు కనుకనే ధైర్యంగా పోరాడాం

- కష్టకాలంలో కలిసిమెలిసి పనిచేసినప్పుడు అనుబంధం ఏర్పడుతుంది
- వైసీపీ హయాంలో వేధింపులకు గురైన టీడీపీ కార్యకర్త షేక్ అల్లాబక్షు
- ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్
- ఇద్దరు పిల్లల బాధ్యత తీసుకుని అన్నివిధాల అండగా ఉంటానని భరోసా



**ఉండవల్లి: జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీకి కమిట్ మెంట్ ఉన్న కార్యకర్తలు ఉన్నారు కనుకనే గత వైసీపీ రాక్షస పాలనలో ధైర్యంగా పోరాడగలిగామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ.. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలుస్తున్నారు మంత్రి లోకేష్. వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకుల వేధింపులకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త షేక్ అల్లాబక్షును కుటుంబంతో సహా ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మంత్రి మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా అల్లాబక్షు కుటుంబం పార్టీకి సేవలందిస్తోంది. ప్రస్తుతం మండల మైనార్టీ సెల్ అధ్యక్షునిగా అల్లాబక్షు పనిచేస్తున్నారు. పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్తమ కార్యకర్తగా నిలిచారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను నిలబెట్టారు. దీంతో తన 3.50 ఎకరాల్లో జామాయిల్ తోటను ఆ పార్టీ గూండాలు నరికివేయడంతో పాటు సదరు భూమిని కక్షతో నిషిద్ధ భూముల జాబితా 22-ఏలో చేర్చారు. తాను కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటి గోడను కూల్చి భయభ్రాంతులకు గురిచేశారు.

**అల్లాబక్షు కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని మంత్రి లోకేష్ భరోసా** అల్లాబక్షు కుటుంబ సభ్యులతో మాట్లాడిన మంత్రి నారా లోకేష్.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు కుమార్తెల చదువు గురించి ఆరా తీశారు. పార్టీ కోసం తాను చేపట్టిన కార్యక్రమాలను అల్లాబక్షు వివరించారు. కుమార్తెల చదువుకు సాయం అందించాలని, తన భూమిని నిషిద్ధజాబితా నుంచి తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మీ వంటి కమిట్ మెంట్ ఉన్న కార్యకర్తలు ఉన్నారు కనుకనే ధైర్యంగా పోరాడగలుగుతున్నాం. కష్టకాలంలో కలిసిమెలిసి పనిచేసినప్పుడు అనుబంధం ఏర్పడుతుంది. మీ నుంచి మేము, మా నుంచి మీరు నేర్చుకుని పార్టీని పటిష్టం చేయవచ్చు. నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం త్యాగం చేశారు. మీకు అండగా నిలబడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఇద్దరు బిడ్డలను చదివించే బాధ్యత తీసుకుంటానని, సొంత పిల్లల్లా చూసుకుంటానని హామీ ఇచ్చారు. భూమి విషయంలో అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ సోదరులకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పిల్లలు బాగా చదువుకోవాలని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకుంటామని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని చెప్పారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా మాట్లాడి తమకు అండగా నిలవడం పట్ల నోటమాట రావడం లేదని, ఆనందంగా ఉందని అల్లాబక్షు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ అభినందన సభ.

### పోలీసు ఉద్యోగం సంతృప్తిని కలిగించింది- ఎస్సై మస్తాన్ ఖాన్.

**మచిలీపట్నం జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోలీసు శాఖలో 43 సంవత్సరాలు అంకితభావంతో ఉద్యోగ విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన ఎస్ఐ మస్తాన్ ఖాన్ కు మంగళవారం మహిళ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉద్యోగ విరమణ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ ఖాన్ తో ఉన్న స్నేహాన్ని సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ విరమణ అభినందన సభ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మస్తాన్ ఖాన్ కుటుంబ సభ్యులతో, తన కుటుంబ సభ్యులలో ఒక్కరైనా సిబ్బంది మధ్యన ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మహిళ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వాస వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఉద్యోగ విధులలో బిజీగా ఉంటూ కుటుంబ సభ్యుల మధ్య తక్కువ కాలం గడుపుతూ ఎక్కువ కాలం పోలీసు సేవలలోనే నిమగ్నమైన మస్తాన్ ఖాన్ కు ఇది పెద్ద ఊరట అన్నారు. ఇప్పటి నుంచి తను కుటుంబ సభ్యులతో మనవడు ,మనవరాలు మధ్య శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుతున్నానని అన్నారు. అతి చిన్న వయసులోనే పోలీసు కానిస్టేబుల్ నుండి ఉద్యోగాన్ని ప్రారంభించి ఎస్సైగా ఉద్యోగ విరమణ పొందిన మస్తాన్ ఖాన్ అనేక ఒడిదుడుకులను తట్టుకుంటూ ఆనందంగా పదవీ విరమణ పొందారు అని అన్నారు. దేవుడు నిండు నూరేళ్ల ఆరోగ్యంతో ఉండాలని దేవుని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. పదవి విరమణ పొందిన ఎస్సై మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ ఉద్యోగ విధులలో



ఏనాడు రాజీ పడలేదని అన్నారు. పోలీసు సేవలను ప్రతి ఒక్కరికి చేరే విధంగా తన వంతు కృషి చేశానని, ఉద్యోగం తనకు సంతృప్తిని కలిగించిందని అన్నారు. పలు పోలీస్ స్టేషన్లలో ఉద్యోగ విధులు నిర్వహించి ప్రస్తుతం కృష్ణాజిల్లా మచిలీపట్నం మహిళ పోలీస్ స్టేషన్ లో పదవి విరమణ పొందటం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఇప్పటివరకు తనకు సహాయ సహకారాలు అందించిన తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి పోలీస్ శాఖలో ఎస్పీ డ్రైవర్ గా, ఏ ఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారని, తను పోలీసు కావడానికి తన తండ్రి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై లు, మహిళ ఏఎస్ఐ బత్తుల రత్నకుమారీ, పోలీసు కానిస్టేబుల్ లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఆకుల రాజ్ కుమార్ జయంతి సందర్భంగా అన్నదానం

**బుడమేరు వరదల్లో ఆకుల రాజ్ కుమార్ సేవలు మరువురానివి**





**విజయవాడ పశ్చిమ, జూలై 1:** (వార్తా ప్రభ ప్రతినిధి)స్వర్గీయ డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ 32 వ జయంతి సందర్భంగా మంగళవారం భవానిపురంలోని ఎస్ కే సి వి ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆశ్రమంలోని బాలలకు సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, సాయంత్రం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ తన కుమారుడు డాక్టరు గా రోగులకు సేవలు చేయక ముందే బుడమేరు వరదల్లో బాధితులకు ఎనలేని సేవలు అందించాడని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మృతి తమకు చీకటి రోజులు కాగా ప్రజా సేవలో తన కుమారుడు దివంగత డాక్టర్ రాజకుమార్ ని చూసుకొంటూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. పేద ప్రజలకు తన వంతు వైద్య సేవలను అందించాలని



లక్ష్యంతో డాక్టర్ గా ఆకుల రాజకుమార్ పేదలకు ఉచితంగా తన వైద్య సేవలను అందజేశారని వివరించారు. ఇటీవలి విజయవాడ వరదల సందర్భంలోనూ డాక్టర్ రాజ్ కుమార్ వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఆహారం, మంచినీరు అందజేశారని చెప్పారు. డాక్టర్ రాజ్ కుమార్ అకాల మృతి తమ కుటుంబానికి ఎంతో విషాదాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల విజయ్ కుమార్, ఆకుల దినేష్, రవీంద్ర ,ఆకుల శ్రీనివాస్ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ

### మున్సిపల్ సిబ్బంది ప్రజల అవసరాల కోసం కష్టపడి పని చేయాలి.... అసిస్టెంట్ కమిషనర్.



**మచిలీపట్నం జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగర కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్, ఎం. గోపాలరావు మంగళవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ నందు తెలుగుదేశం పార్టీ 45వ డివిజన్ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, డివిజన్ సచివాలయ సిబ్బంది తో పాటుగా డివిజన్ లో ఆకస్మికంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్, ఎం. గోపాలరావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ప్రజల అవసరాలు తీర్చేలా కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి అన్నారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం పై శానిటేషన్ సిబ్బంది మచిలీపట్నం నగరంలో ప్రత్యేక శ్రద్ధ చూపి, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్న యెడల పై అధికారుల దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తాము అన్నారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియలో ఎక్కడైనా సచివాలయ సిబ్బంది సకాలంలో ఇవ్వడం లేదు అనే ఫిర్యాదులు వస్తే సహించేది లేదు అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉంది అన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అలా లేనిపక్షంలో ఫిర్యాదులు ఏమైనా వస్తే వారిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందచేయాల్సిన బాధ్యత ఉద్యోగులుగా మనందరిపై ఉంది అన్నారు. డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ డివిజన్ లోని పలు సమస్యలను అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాలరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, 45 డివిజన్ సచివాలయ సిబ్బంది, అశ్వథాటి రామాంజనేయులు, టం టం రమాదేవి, డివిజన్ శానిటేషన్ మేస్త్రి, బట్రాజు రామశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**- పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై స్పెషల్ డ్రైవ్**



**ఇబ్రహీంపట్నం, జూలై 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణ పరిధిలోని ఇబ్రహీంపట్నం ఖాజీమాన్యం ప్రాంతంలో మోడల్ ప్రైమరీ పాఠశాల (ఎంపీఎస్) మెయిన్ లో విద్యార్థుల చేరికపై మండల విద్యాశాఖ అధికారులు మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ముగ్గురు విద్యార్థులను మోడల్ ప్రైమరీ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి - 2 ఎం.వీరస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని చెప్పారు. కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందించినట్లు చెప్పారు. అలాగే మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో తరగతులు నిర్వహిస్తున్నామని, ఒకటి నుంచి ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించినట్లు వివరించారు. బడి ఈడు పిల్లలు బడుల్లోనే ఉండాలని, అందుకు తల్లిదండ్రులు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మోడల్ ప్రైమరీ పాఠశాల హెచ్ఎం జె.ఎస్.గోపాలకృష్ణ, ఉపాధ్యాయిని జయశ్రీ, క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్, సీఆర్పీలు, పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జులై 1 (వార్తప్రభ )** ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు, వత్సవాయి మండలం, భీమవరం గ్రామం టోల్ గేట్ వద్ద ప్రభుత్వం నూతనంగా నిర్మించబోవు పీహెచ్ సి కి స్థల సేకరణను డి ఎం హెచ్ ఓ సుహాసిని మరియు అన్ని శాఖల సిబ్బందితో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తూ అందుకు అనుగుణంగా నేషనల్ హైవే భీమవరం టోల్గేట్ వద్ద ఒక కొత్త పీహెచ్ సి ని ప్రతిపాదించడం స్థల సేకరణ చేయడం కోసం చూడటం జరిగిందని రానున్న రోజులలో ప్రజలందరూ కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఆసుపత్రి సూపరింటెండెంట్ హరీష్ మరియు వివిధ శాఖల అధికారులు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం ఆధ్యాత్మిక పరంగా ప్రత్యేకమైనది

**బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ**



**చెరుకుపల్లి మండలం జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశం గుళ్ళపల్లి గంగాంబికా సమేత ఆనందీశ్వరదేవాలయం లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెలలో 10 తేదీ వ్యాస పౌర్ణమి సందర్భంగా వ్యాస మహాముని పూజించుకుంటూ గురువులను స్మరించుకుంటూ బాలవికాస్ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులలో చిన్నప్పుడు నుండే దేవుని యెడల భక్తి పెద్దలు ఎడల గౌరవం పెంపొందించుతూ చిన్నారులలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా ఈ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ జూన్ నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు,5వ తేదీ నుండి 10 వ తేదీ వరకు గ్రామ ధార్మిక సమితి సమావేశాలు, 12వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించాలని 6, 21 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తనలు కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. ఆషాఢ పౌర్ణమిపౌర్ణమిని పురస్కరించుకొని అన్ని దేవాలయాల్లో 10 వ తేదీ సామూహిక హారతులు మహిళా విభాగం ఆధ్వర్యం ఆషాడ మాసంలో మహిళలందరూ గోరింటాకు పెట్టుకోవడం గ్రామదేవతలకు సారే సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు,ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ మండల కన్వీనర్లు మత్తి సీతారాంబాబు, గుర్రం వెంకటేశ్వరరావు,పండితపు వెంకటేశ్వరరావు మహిళా కన్వీనర్లు దామర్ల పుణ్యవతి, పీటావెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో వైద్యుల పాత్ర అమోఘం...... గడ్డం రాజు

**మచిలీపట్నం జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వైద్యుల పాత్ర అమోఘమని అన్నారు. నగరంలో ఉన్న వైద్యులందరికీ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులే ప్రత్యక్ష దైవాలని, సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని వైద్యుల సేవలను కొనియాడారు. ప్రాణాంతకరమైన వ్యాధులను సైతం నయం చేసి ప్రాణ భిక్ష పెట్టేది ఒక వైద్యుడు మాత్రమే అని అన్నారు. పేద, మధ్య, ధనిక తారతమ్యం లేకుండా అందరికీ వైద్యం అందించే వృత్తి డాక్టర్ అన్నారు. వైద్య వృత్తి ద్వారా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కరోనా లాంటి విపత్కర సమయంలో దేశానికి సేవ చేసిన వైద్యులు వారి సేవలో చిరస్మరణీయమన్నారు.

**శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో**

## వారాహి నవరాత్రుల (గుప్త నవరాత్రులు) ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కనున్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో గత నెల 26 నుండి ఈ నెల 4 తేదీ వరకు శ్రీ మహా వారాహి గుప్త నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి (దాసు) తెలిపారు. ఈ సందర్భంగా ఈ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించిన వారికి ఇంతకాలం వేధించిన పలు సమస్యలు అమ్మవారి అనుగ్రహముతో మటుమాయం అవుతాయని శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి తెలిపారు. శ్రీ వారాహి మాతను సప్త మాతృకలలో మరియు దశ మహావిద్యలలో ఒకరిగా కొలుస్తారు. శ్రీ వారాహి అమ్మవారిని పూజించుట వలన ప్రతికూలత, చెడు దృష్టి, అనారోగ్యం, ప్రమాదాలు మరియు చెడు కర్మల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే కోర్టులో ఉన్న సమస్యలు, భూవివాదాలు,అప్పులు బాధనుండి విముక్తి, ఆర్థికాభివృద్ధి తో పాటుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారు స్వస్థత చెందుతారని తెలిపారు. ఆలాగే నరఘోష నివారణ,దుష్ట గ్రహ,దుష్ట పీడ విరగడ చెందుతారని భక్తులు విశ్వసిస్తారని స్వామి అన్నారు. శ్రీ వారాహి అమ్మవారిని సస్య దేవతగా పూజించుట ద్వారా సకాలములో పంటలు సమృద్ధిగా పండి రైతులు భక్తులు సుఖ సంతోషములతో వర్ధిల్లెదరని పురాణముల ఉవాచ. మంగళవారం శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో అమ్మవారు శ్రీ వారాహి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వందలాది మంది భక్తులు అమ్మవారి ని దర్శించుకున్నారు.

## విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

**- బీజేపీ శాసన సభ ఫ్లోర్ లీడర్ కు కొండపల్లి బిజెపి నాయకుల వినతి**

**ఇబ్రహీంపట్నం, జూలై 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (భారతీయ మజ్దూర్ సంఘం అనుబంధం) నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విజయవాడలో బీజేపీ శాసన సభ ఫ్లోర్ లీడర్, శాసన సభ్యుడు విష్ణు కుమార్ రాజుకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను దశల వారీగా రెగ్యులర్ చేయాలని, ఏపీ జెన్ కోలో విలీనం, గత ప్రభుత్వం తొలగించిన సర్వీస్ ఇన్సెంటివ్ ను కొనసాగించడం, రావలసిన బకాయిలు విడుదల చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన విష్ణు కుమార్ రాజు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్టీటీపీఎస్ రీజియన్ ఉపాధ్యక్షుడు బొర్రా ప్రవీణ్, పార్టీ నాయకుడు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



# కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ



**ఇబ్రహీంపట్నం, జూలై 01(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని కాచవరం ప్రాథమిక పరిషత్ పాఠశాల ను ప్రభుత్వ డైట్ ( జిల్లా విద్యా శిక్షణ సంస్థ, అంగలూరు) లెక్చరర్ డాక్టర్ మోహన్ రావు కొచ్చెర్ల మంగళవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అభ్యసన ప్రక్రియ, తెలుగు,ఆంగ్లం లో చదవటం రాయడం, గణితంలో కూడికలు తీసివేతలను పరీక్షించారు. 5 తరగతి విద్యార్థులను ఆంగ్లంలో పాఠ్యాంశంలో కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం పాఠశాల విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరులను పరిశీలించి, పాఠశాలలో మౌలిక సదుపాయాలు, రిజిస్టులను నిర్వహణ, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ల పంపిణీ, మొదలకు అంశాలను పరిశీలిన్చరు.

# జాతీయ స్థాయి కత్తిసాము పోటీలకు డిఏవి విద్యార్థి



**ఇబ్రహీంపట్నం, జూలై 01 (వార్తా ప్రభ ప్రతినిధి):** జాతీయ స్థాయి కత్తిసాము పోటీలకు అండర్ 10 పోటీల కు కొండపల్లి డి. ఏ. వి స్కూల్ 3 తరగతి విద్యార్థి గింజల మోక్షిత్ కార్తికేయ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మన్మోహన్ తెలిపారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల అండర్ 10 ఫెన్సింగ్ కత్తిసాము ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణాజిల్లా నుండి పాతినిధ్యం వహించిన కార్తికేయ ఇపీ విభాగంలో తలపడి రజత పతకాన్ని ఛేజిక్కించుకున్నట్లు మన్మోహన్ తెలిపారు. ప్రతిభ కనబరచిన కార్తికేయను రాష్ట్ర సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసింది. జులై 5 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రం నాసిక్ లో జరుగబోయే జాతీయ స్థాయి అండర్ 10 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో కార్తికేయ ఆంధ్రప్రదేశ్ జట్టు నుండి ప్రాతినిద్యం వహిస్తాడని ఆయన తెలిపారు.

# శివకుమార్ కి ఘనంగా సన్మానం



**తొర్రూర్ జూలై 1(వార్తా ప్రభ)**ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థి శివకుమార్ కిగౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి జలగం శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి బాలగాని నరసయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘ సభ్యుడు రాయి పెల్లి యాకయ్య కుమారుడు రాయిపెల్లి శివకుమార్ ఐఐటి గౌహతిలో సీటు సాధించిన సందర్భంగా శివకుమార్ ని శాలువా,మెమొంటో తో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా విచ్చేసిన గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ ,డివిజన్ అధ్యక్షులు తాళ్లపెల్లి రమేష్ గౌడ్ సంఘ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రతిభకు పదును పెట్టి ఐఐటీలో సీటు సాధించడం చాలా అభినందనీయం అని శివకుమార్ ఐఐటీలో బాగా చదువుకొని మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. తాళ్ళపల్లి రమేష్ గౌడ్ ప్రత్యేకంగా మాట్లాడుతూ శివకుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం స్థానికంగా ఉన్న మా వికాస్ ఉన్నత పాఠశాలలో చదువుకోవడం మా విద్యార్థి సీటు సాధించడం ఆనందంగా గర్వంగా ఉందని ఆశీస్సులు అందజేశారు అనంతరం శివకుమార్ మాట్లాడుతూ ఇంతమంది గౌడ బాంధవుల మధ్య సన్మానం అందుకోవడం సంతోషంగా ఆనందంగా ఉందని రాబోయే కాలంలో బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకుంటానని అన్నారు ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ పెద్దలు తాళ్ళపెల్లి హేమాద్రి గౌడ్,శీలం లింగన్న గౌడ్ ,మోడెం వెంకన్న గౌడ్,పెరుమాళ్ళ చక్రపాణి గౌడ్, చిత్తలూరి సతీష్ గౌడ్, పెరుమాళ్ళ యాదగిరి గౌడ్,పెరుమాండ్ల రమేష్ గౌడ్ మోడెం సోమనర్సయ్య గౌడ్, గండి సతీష్ గౌడ్, కన్నా రాములు గౌడ్,బొమ్మెర సోమయ్య గౌడ్ పొడిశెట్టి ఉదయకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హై స్కూల్ కు సీలింగ్ ఫ్యాన్ వితరణ చేసిన అప్పన్న మణి కుమార్



**జగ్గయ్యపేట జులై 1 (వార్తప్రభ)**పట్టణ ప్రముఖ వ్యాపారి ఆర్యవైశ్య నాయకులు, ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ అప్పన మణికుమార్ 75వ జన్మదిన సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా ( మహిళా విభాగం) ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ (బాలురు)హై స్కూల్ నందు సీలింగ్ ఫ్యాన్ వితరణ ప్రధానఉపాద్యాయులు పారేపల్లి నాగేశ్వరావు లకు దాత అప్పన్న మణి కుమార్చేతులమీద గా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి కంభంపాటి రవి కుమార్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వసా నాగమణి, జిల్లా మహిళా విభాగం కోశాధికారి వుటుకూరి అలేఖ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ప్రజా సమస్యలపై గళమెత్తాలి

## బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
## విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ప్రజా సమస్యలపై గళమెత్తాలని ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడు పీ.వీ. ఎన్ మాధవ్ కు ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పీ. వీ.ఎన్ మాధవ్ ను బీజేపీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. విజయవాడ బందర్ రోడ్ లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఈ అభినందన సభలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ బీజేపీ అధ్యక్షురాలు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, అనకాపల్లి ఎంపీ సీ ఎం రమేష్, రాజ్యసభ సభ్యులు, పాకా సత్యనారాయణ, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, ఆదినారాయణ రెడ్డి, పార్థసారథి,మాజీ కేంద్ర మంత్రి, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి ) తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ ఏపీ లో బీజేపీ బలోపేతమే లక్ష్యంగా మాధవ్ కృషి చేయాలన్నారు ముఖ్యంగా యువతను, మహిళలను ఆకర్షించేలా ప్రయత్నాలను కొనసాగించాలన్నారు .మహిళా రిజర్వేషన్ల ద్వారా మహిళలు రాజకీయంగా ఎదగడానికి ఆస్కారం ఉందన్నారు.సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ బిన్నాభిప్రాయం నుంచి ఏకాభిప్రాయానికి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ప్రధాని మోడీ 11 ఏళ్ల పాలనలోనే దేశం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మాధవ్ ఏపీ బీజేపీ అధ్యక్షుడి గా మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ప్రజా గళం వినిపించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ఉండాలని వైసీపీ ఐదేళ్ల అరాచక పాలన వలన ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన మాధవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ పదవికి వన్నె తెచ్చేలా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు.

# నిబద్ధత కలిగిన ఉద్యోగి మునేశ్వరావు

## పదవీ విరమణ సభలో వక్తలు



**ఇబ్రహీంపట్నం,జులై 01(వార్తా ప్రభ ప్రతినిధి):**విధుల నిర్వహణలో నిబద్ధత కలిగిన ఉద్యోగి మునేశ్వరావు అని ప్రశంసించారు పలువురు వక్తలు. మండల పరిధిలోని గుంటుపల్లి గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందారు మునేశ్వరరావు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈ సభలో మునేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో,వ్యక్తిత్వంలో నిబద్ధత కలిగిన ఉద్యోగి మునేశ్వరావు అని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధికి ఆయన వంతు కృషి చేశారని ప్రశంసించారు. అందరితో ఆత్మీయంగా ఉంటూ అజాతశత్రువుగా పేరుపొందారని,ఉద్యోగిగా విరమణ పొందిన స్నేహితుడిగా అందరికీ ఎప్పటికీ గుర్తు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, తెలుగుదేశం పార్టీ నాయకులు రామినేని రాజా నల్లూరి సూరిబాబు, పెదర్ల రవి, పంచాయతీ సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జులై 1 (వార్తప్రభ)**మండలం చిల్లకల్లు గ్రామంలో ఎస్సీ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజల ఫిర్యాదులపై స్పందించిన ఆయన, సమస్యిత ప్రాంతాలను పరిశీలిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"ప్రజల ఆరోగ్యం, శుభ్రతకు డ్రైనేజీ వ్యవస్థ అత్యంత కీలకం. సమస్య ఉన్న చోట వెంటనే తాత్కాలిక చర్యలు తీసుకొని, దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రణాళిక సిద్ధం చేయాలి." అని తెలిపారు. పరిశీలనలో గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య స్పందనపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారుపాటి దేవిడ్, ముత్తినేని అశోక్, మల్లెబోయిన జ్వాలా, పసుమర్తి మహేష్, కారుపాటి వినోద్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ వైభవం తీసుకుని వస్తా: డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు



**కాకినాడ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కు పూర్వ వైభవం తీసుకు వస్తాను అని బ్యాంకు అభివృద్ధికీ కృషి చేస్తా అని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. మంగళవారం కాకినాడ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశం మందిరంలో చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అప్కాబ్ విజయవాడ సిజిఎం ఎన్.వెంకటరత్నం బృందంతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి బ్యాంకు పురోగతికి,చేసే విధివిధానాలపై చర్చించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## శిష్యుల ఎదుగుదలే గురుదక్షిణ. రత్నమాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చుంచుపల్లి జూలై 1 ( )భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఆనాటి శ్రీ వెంకటేశ్వర బాల నికేతన్ ఎస్. వి. బి. ఎన్. స్కూల్ 9 ఇంక్లైన్ 1992బి1993 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ స్కూల్ 1977లో బాలకృష్ణ సార్ స్థాపించారు స్కూల్లో టీచర్ గా రత్నమాల ఉపాధ్యాయులుగా స్కూలు ఉన్నంతకాలం అక్కడే కొనసాగినారు అనంతరం రత్నమల గౌతమ్ పూర్ లోనే కొన్ని సంవత్సరాలు సొంతగా స్కూల్ నిర్వహించి ఎందరో విద్యార్థులను చక్కటి భవిష్యత్తును అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి గురువులు పాల్గొన్నారు. 33 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు అందరూ ఒకే చోట కలుసుకొని మధుర స్మృతులు జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు రావడం ఒకరినొకరు పలకరించుకోవడం ఆనాటి జ్ఞాపకాలని అందరు కలిసి పంచుకోవడంతో ఆ రోజంతా ఆనందంగా పాత జ్ఞాపకాలతో గడపడం జరిగింది .గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు అనంతరం గుమగుమల రుచులతో తయారుచేసిన వెజిటేరియన్ నాన్ వెజిటేరియన్ భోజనాలు పూర్వ విద్యార్థులు ఒకరు జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా భోజనాన్ని ఆరగించారు అనంతరం ఫోటోషూట్ నిర్వహించుకొని సెల్ఫీలతో కుటుంబాల సభ్యులతో సంతోషంగా గడిపిన 9 ఇంక్లైన్ ఎస్, వి, బి, ఎన్, స్కూల్ పూర్వ విద్యార్థులు

# భగవంతుని దయతో ప్రజాసేవ సాగిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలి

## - ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్..



**కుత్బుల్లాపూర్ జూలై 1 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125వ డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్–2 అధ్యక్షుడు పీరా రెడ్డి, 130వ డివిజన్ సుభాష్ నగర్ మాజీ వార్డు సభ్యులు ఆడప శేషు, సూరారం కాలనీకి చెందిన నారాయణ తమ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు, బిఆర్ఎస్ పార్టీ విప్ కె.పి.వివేకానంద్ ని ఆయన కార్యాలయంలో కలిసి ఆశీర్వచనలు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవను ధ్యేయంగా పెట్టుకుని భగవంతుని ఆశీర్వాదంతో ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు అద్వకేట్ కమలాకర్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, తారా సింగ్, శివ నాయక్, గౌస్, రంగా, సింగర్ శీను తదితరులు పాల్గొన్నారు.

# "పేదలు, మధ్య తరగతి వర్గాల వైద్య అవసరాలకు ఆర్థికంగా సహాయపడుతున్న "సీ.ఎం.ఆర్.ఎఫ్" పథకం




**కుత్బుల్లాపూర్ జూలై 1 (వార్తాప్రభ) :** ఆర్థికంగా వెనుకబడ్డ వారు, ముఖ్యంగా పేదలు, దిగువ మధ్య తరగతి వర్గానికి చెందిన వారు అత్యవసర వైద్య పరిస్థితుల్లో అప్పులు చేసి చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, అలాంటి బాధితులకు ప్రభుత్వం తరఫున సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక చేయూత ఎంతో అండగా వుంటుందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం చింతల్‌లోని తన నివాస కార్యాలయంలో, సీ.ఎం.ఆర్.ఎఫ్ కింద మంజూరైన రూ.4 లక్షల విలువగల ఎల్.ఓ.సి పత్రాలను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. లబ్ధిదారుల వివరాలు: 1. తాళ్లపల్లి అక్షయ నివాసం: 125 గాజులరామారం డివిజన్ మంజూరైన మొత్తం: రూ.2 లక్షలు 2. సుజిత్ కుమార్ ఝా నివాసం: సుభాష్ నగర్, 130 డివిజన్ మంజూరైన మొత్తం: రూ.2 లక్షలు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పాక్స్ చైర్మన్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్, ప్రభాకర్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా నిత్యం పాటు పడతాం

## మెగా మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి









**విజయవాడ పశ్చిమ జూలై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం రౌండ్ టేబుల్ ఇండియా, రోటరీక్లబ్ , లేడీస్ సర్కిల్, మరియు సుజనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని క్యాంపును ప్రారంభించారు. ముందుగా ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు· పేదలకు లబ్ధి చేకూరేలా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా కూటమి ప్రభుత్వం సేవలందిస్తుందన్నారు. వైద్యులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాలను సాధించాలన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యులై సేవలందిస్తున్న వైద్యులను సత్కరించి, అభినందించారు. కంటి పరీక్షల తో పాటు ఉచితంగా కేటరాక్ట్ ఆపరేషన్లు చేసేందుకు ముందుకు వచ్చిన శంకర కంటి ఆసుపత్రి వైద్యులను ప్రత్యేకంగా అభినందించారు..ఎన్నికల వరకే పార్టీలు , ప్రత్యర్థులని తరువాత అందరం ఒకటేనన్నారు. ఆరోగ్య సంరక్షణలో ముందస్తు రోగ నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి సుజనా ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా, ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తనకి ఓటు వేయని వారికి కూడా సంక్షేమాన్ని అందించేలా నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో తన సేవలను మరింత ఉధృతం చేస్తానని సుజనా హామీ ఇచ్చారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి రాజకీయాలకతీతంగా సేవలందిస్తూ పేదలకు భారమైన విద్య,వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. సుజనా ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రౌండ్ టేబుల్ చైర్మన్ కాట్రగడ్డ మోహన్, లేడీస్ సర్కిల్ చైర్ పర్సన్ అలేఖ్య, అమరావతి రౌండ్ టేబుల్ చైర్మన్ సందీప్, లేడీస్ సర్కిల్ చైర్ పర్సన్ సింధు అందలం, రోటరీ క్లబ్ ఆఫ్ అమరావతి అధ్యక్షులు డాక్టర్ ప్రఫుల్, రౌండ్ టేబుల్ ఏపీ, తెలంగాణా చాప్టర్ అధ్యక్షులు కౌశిక్ యక్కల , డాక్టర్లు ఆదిత్య ,హర్ష, మానస, అమూల్య, సుజనా ఫౌండేషన్ హెల్త్ కోఆర్డినేటర్ బొమ్మ కంటి వెంకట రమణ, కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు రత్నకుమారి దుర్గారావు,కూటమి నేతలు ఎమ్మెస్ బేగ్, పైలా సోమినాయుడు, కోగంటి రామారావు, పత్తి నాగేశ్వరావు, తిరుపతి అనూష, పచ్చవ మల్లికార్జున, బ్రహ్మారెడ్డి, సారేపల్లి రాధాకృష్ణ,యేదుపాటి రామయ్య , పోతిన భేసుకంటేశ్వరుడు,తదితరులు పాల్గొన్నారు.

## లంచం కేసులో ఇన్సూరెన్స్ కంపెనీ అధికారికి నాలుగేళ్ల జైలు శిక్ష విధించిన సీబీఐ కోర్టు

**విజయవాడ,జూలై 1 (వార్తాప్రభ) :** అధికార దుర్వినియోగం ఆరోపణ నిర్ధారణతో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, మైక్రో ఆఫీస్ ఉద్యోగి కోలా రామ నరసింహంను సీబీఐ ప్రత్యేక కోర్టు దోషిగా ప్రకటిస్తూ 4 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2,000/- జరిమానా విధించింది. గతంలో, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కందుకూరు బ్రాంచ్ కి చెందిన మైక్రో ఆఫీస్‌లో ఇన్-చార్జ్ డెవలప్‌మెంట్ గ్రేడ్ వన్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తూ లంచం తీసుకుంటుతుండగా రామ నరసింహంను సిబిఐ పట్టుకుంది. తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, గేదె మరణానికి సంబంధించిన బీమా క్లెయిమ్ ఫైల్ పై సంతకం కోసం వచ్చిన లబ్ధిదారు దగ్గరి నుంచి రూ.10,000/- లంచం డిమాండ్ చేసిన క్రమంలో, బాధితుడి పిర్యాదు మేరకు సీబీఐ వల పన్ని నిందితుడు ఫిర్యాదుదారు నుండి పది వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. అనంతరం, కోలా రామ నరసింహంపై సీబీఐ 11.07.2017న కేసు నమోదు చేసింది. దర్యాప్తు అనంతరం , ఆయనపై 27.10.2017న సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది, విచారణ అనంతరం కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించి, తదనుగుణంగా శిక్ష విధించింది.

## తొలి రోజు 95 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం మొదలయ్యింది. వానను సైతం లెక్కచేయకుండా వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత దప్పు కళాకారులకు, హెచ్ఐవి బాధితులకు తలసేమియా వ్యాధిగ్రస్తులకు పక్షవాత మరియు కిడ్నీ వ్యాధి పీడితులకు పింఛన్లు అందించే కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రోజు 95 శాతం పింఛన్ పంపిణీ చేసినట్లు ఎంపీడీవో సిహెచ్ చిన్నరాట్నాలు తెలిపారు రెండవ సచివాలయం నాలుగవ వార్డు పరిధిలో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు.

## కోడూరు రెగ్యులేటర్ నుండి దిగువ గ్రామాలకు త్రాగు సాగునీరు విడుదల



**కోడూరు,జూలై 1 (వార్తాప్రభ) :** కోడూరు ప్రధాన పంట కాలవ రెగ్యులేటర్ నుండి దిగువ గ్రామాల పంట కాలువలకు త్రాగు,సాగునీరును తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు విడుదల చేశారు. స్థానిక రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. అనంతరం 13 నెంబర్ పంట కాలువ లో అడ్డంకులను తొలగించడానికి ప్రోక్లైన్ తో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు ఇజ్జినేని శివాజీ, గంజాల సుందర్రావు, ఇరిగేషన్ ఏ ఈ విజయ్ కుమార్, కోట రాంబాబు, పూత బోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, పెద్ది బాబురావు, బచ్చు వెంకటేష్,బచ్చు పూర్ణచంద్రరావు,చందు రామాంజనేయులు, పెద్ది బాబురావు, దేవనబోయన కేశవ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్స్ డే



**తిరువూరు,జూలై 1 (వార్తాప్రభ) :** తిరువూరు డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ వైద్య నిపుణులు ఐఎంఏ అధ్యక్షులు జయకృష్ణ హాస్పటల్ అధినేత డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు గారిని శాలువా కప్పి పూల బొకేలు అందించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన లైన్స్ క్లబ్ సభ్యులు పివి రావు చలమాల శంకర్రావు కొమ్మినేని రాజేష్ కన్నా నాగ బండి రాజేశ్వరరావు నాగ బండి ప్రకాష్ రావు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం నంబూరు అశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వర్షాకాలంలో పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి-డా.హనుమంతరావు




**జి.కొండూరు,జూలై 1 (వార్తాప్రభ) :** వర్షాకాలం ప్రారంభమైన నేపధ్యంలో పశువులు, జీవాలకు తప్పనిసరిగా టీకాలు వేయించాల్సిన ఆవశ్యకత ఉందని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.హనుమంతరావు వెల్లడించారు.స్థానిక మండల వ్యవసాయ అధికారి కె. సి హెచ్. సూరిబాబు ఆధ్వర్యంలో మండలంలో ని వెలగలేరు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో హనుమంతరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పశు పోషకులకు, జీవాల పెంపకం దారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పశువులదాన, గడ్డివిత్తనాలు,లింగ నిర్ధారణ,వీర్యం తదితర అంశాలపై రైతులకు వివరించారు.నట్టల నివారణ మందు ప్రతియేటా 2 సార్లు ఇవ్వడం జరిగేదని, అయితే ఇప్పుడు నాలుగు సార్లు ఇవ్వనున్నట్లు తెలియజేశారు.అలాగే లింగ నిర్ధారిత వీర్యం ఒక డోసు రేటు కేవలం రూ. 150 కి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం లో మైలవరం వెటర్నరీ ఆసిస్టెంట్ డైరెక్టర్ డా. హరిహరనాథ్ , వెలగలేరు పశు వైద్య అధికారి డి. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో అట్టహాసంగా నూతన కోర్టు కాంపెక్స్ శంఖుస్థాపన










**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ -ఆఫీసర్స్ క్లబ్ సమీపంలో ఓల్డ్ కోర్టు భవనాల ఏరియాలో నూతన టెక్నాలజీతో నిర్మించనున్న సిక్స్ (6) కోర్టుల కాంప్లెక్స్ శంఖుస్థాపన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. హై కోర్ట్ ఆఫ్ అంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్ గౌరవ శ్రీ జస్టీస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ చేతుల మీదుగా హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్, కృష్ణాజిల్లా) గౌరవ శ్రీ జస్టిస్ రవి నాథ్ తిలారి, గౌరవ శ్రీ జస్టిస్ వి. శ్రీనివాస్, గౌరవ శ్రీ జస్టిస్ వి. గోపాల కృష్ణారావు, గౌరవ శ్రీ జస్టిస్ కిరణ్మయి మండవ లు పాల్గొనగా ఫౌండేషన్ స్టోన్ (డిజిటల్లీ) నిర్మాణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ వందశాతం కేసుల పరిష్కారం దిశగా న్యాయవ్యవస్థ సమర్ధవంతంగా పనిచేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఆ దిశగా కోర్టులకు అవసరమైన మౌలిక సదపాయాలు కల్పిస్తూ టెక్నాలజీని అందిస్తున్నామని స్పష్టం చేశారు. సుమారు రెండున్నర ఎకరాల ఏరియాలో రూ. 46.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న గుడివాడలో నూతనంగా నిర్మించనున్న ఆరుకోర్టుల భవనంలో డిజిటలైజేషన్‌తో పాటు అన్ని రకాల మౌలిక సౌకర్యాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అత్యధిక కేసుల పరిష్కారం దిశగా బార్ అండ్ బెంచ్ సహకారం ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా న్యాయాధికారులు, న్యాయవాదులు ఎప్పటికప్పుడు సామర్థ్యాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవడంతోనే వాటిని సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. గుడివాడ వచ్చిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ జి. గోపి గారు, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గార్లకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు మరియు బార్ అసోసియేషన్ నాయకులు తమ్మలచర్ల శ్రీనివాసులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి : టిడిపి నాయకులు

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై క్లస్టర్, బూత్ కమిటీల ఇన్చార్జిలతో సమావేశమైన నేతలు..





**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** నెల రోజులు జరిగే 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి నాయకులు పిలుపిచ్చారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమ నిర్వహణపై గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నియోజకవర్గ పరిధిలోని టీడీపీ క్లస్టర్ మరియు బూత్ కమిటీల ఇన్చార్జిల విస్తృత స్థాయి సమావేశాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ, నందివాడ, రూరల్ మండలాల పార్టీ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, దానేటి సన్యాసిరావు, వాసే మురళీ లు ప్రసంగించారు. తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని.. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని యాప్‌లో నమోదు చేయాలని.. మై టీడీపీ యాప్ ద్వారా మీరు చేసిన పనులు నాయకత్వానికి తెలియజేయాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 94 శాతం సీట్లను ప్రజలు గెలిపించారని, దీనికి ప్రధాన కారణం.. గత పాలకుల అహంకారం, వారి పని విధానమని చెప్పారు. 151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారమే.. దీనిని అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో పరిస్థితులు అనుకూలించక పోయిన రాష్ట్రంలో సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతంగా వేసామని నాయకులు పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూడా తల్లికి వందనం అమలు చేశామనీ, దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని, అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించామన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో గుడివాడ నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామంటూ నియోజకవర్గ క్లస్టర్, మరియు బూత్ కమిటీల ఇన్చార్జిల ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6న వాసవీ క్లబ్ జాగృతి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం..



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** వాసవీ క్లబ్ జాగృతి ఇంటర్నేషనల్ నూతన శాఖ ప్రారంభోత్సవాన్ని ఈనెల 6వ తేది ఆర్యవైశ్య కళ్యాణ వేదికలో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో క్లబ్ నూతనాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టనున్న శేగు వెంకట ప్రసాద్ తొలిగా ఆహ్వాన పత్రికను శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాల రావుకు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ మహిళా నాయకురాలు శేగు బబిత, నేత్రదాన ప్రోత్సాహకులు, క్లబ్ జిల్లా నాయకులు గాదే మోహన్ బాబు మరియు వాసవీ క్లబ్ జాగృతి ఇంటర్నేషనల్ గుడివాడ శాఖ ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఘనంగా టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు పుట్టినరోజు వేడుకలు..





**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ డా॥ బి.ఆర్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ నాయుడు భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ పలు దేవాలయాల్లో అభిమానులు అర్చనలు చేయించి, అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు, మరియు ఆస్పత్రిలోని రోగులకు టీవీ5 రిపోర్టర్ ఓలేటి రాజేష్ తదితరులు పండ్లు పంపిణీ చేశారు.

## ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గవరపు పుట్టినరోజు వేడుకలు





**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య పుట్టినరోజు సందర్భంగా నాగవరప్పాడు లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకములు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గోకవరపు సునీల్ కుమార్ విచ్చేసి పుస్తకాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ మాజీ సెక్రటరీ పర్వతనేని ఆనంద్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు జివ్వాజి గంగరాజు, గోదావరి కృష్ణ బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వేణు, ఆర్యవైశ్య ప్రముఖులు చిన్నం గంగాధర రావు, ఆర్యవైశ్యులు సముద్రాల వెంకట జగ్గారావు, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు, గోదావరి కృష్ణ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ప్రియా గారు తేజ, స్కూల్ హెచ్‌ఎం ఎస్.కె. నూర్జహాన్, ఉపాధ్యాయులు బి. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో.. :** సీనియర్ వాకర్ మరియు ఏ.వీ.పీ. బొగ్గవరపు తిరుపతయ్య జన్మదినం సందర్భంగా వారి స్వగృహమునందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి ట్రెజరర్ చలువాది వెంకట మోహన్ రావు జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు పామర్తి కేశవరావు ఎం .వీరశేఖర్ బత్తెన శ్రీనివాస్ పోకూరిమోహన్ రావు వెంకన్న బాబు పల్లెబాట ప్రసాద్ సామి రామ్మోహన్ రావు మరియు అనేకమంది వాకర్స్ మిత్రులు పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం చేసినారు.

## వేధింపులకు పాల్పడుతున్న ఆకతాయిలాట కట్టిస్తున్న కృష్ణాజిల్లా పోలీసులు..



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్ట పరచడమే కాక విద్యాలయాలు కళాశాల వద్ద పటిష్ట భద్రత చర్యలను చేపట్టారు కృష్ణా జిల్లా పోలీసులు. అందులో భాగంగా సోమవారం గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ కళాశాల వద్ద సాయంత్రం కళాశాల తరగతుల ముగించుకొని విద్యార్థులందరూ బయటకు వస్తున్న సమయంలో అక్కడ కొంతమంది ఆకతాయిలు ద్విచక్ర వాహనాలతో అటు ఇటు వేగంగా పయనిస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేశారు. ఆ సమాచారం తెలుసుకొని డ్రోన్ కెమెరాలతో నిశితంగా పరిశీలించగా అది నిజమని నిర్ధారణ చేసుకొని అక్కడే ఉన్న శక్తి టీం సభ్యులు ద్విచక్ర వాహనాలపై ఉన్న 7 గురు యువకులను అదుపులోనికి తీసుకొని వారిని విచారించగా వారు ఆ విద్యాసంస్థకు చెందినవారు కాదని తెలుసుకున్నారు. అనంతరం వారి తల్లిదండ్రులను పిలిపించి వారి ఎదుట ఆ యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించి ఇంకొకసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం : యార్లగడ్డ





**గన్నవరం,జూలై 1 (వార్తాప్రభ) :** కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. గన్నవరం మండలం జక్కులనెక్కలం గ్రామంలో మంగళవారం ఉదయం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంతకు ముందు రెండు నెలల పింఛన్ బ్యాలెన్సు కూడా కలిపి ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలం లో 163, గన్నవరం మండలంలో 132, ఉంగుటూరు మండలంలో 113 మందికి స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. గత పాలకుల అనాలోచిత చర్యల ఫలితంగా అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నారని ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం ప్రారంభిందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చన్న ఆయన గన్నవరం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు ఉపందుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని 15 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ త్వరలో నెరవేరనుందని యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్న యార్లగడ్డ వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ బెనర్జీ పార్టీ నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వరరావు తొలిమెల్లి సుబ్రహ్మణ్యం కాటూరి అప్పారావు వీర్ల రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**పెడన,జూలై 1 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో గుడ్లవలేరు కౌతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సంయుక్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మచిలీపట్నం వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులో 18 సంవత్సరాలు నిండిన స్త్రీలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ లక్షణాలు గురించి తెలియజేసి క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిని గుర్తించి అబ్డామేన్ పరీక్షలు ఎక్సరే మరియు మామోగ్రఫీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో 90 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించగా అందులో ఏడుగురిని రిఫరల్ కేసులుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో కౌతవరం పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావ్య డాక్టర్ సంహిత (గైనకాలజిస్ట్), డాక్టర్ హర్షిత రేడియాలజిస్ట్ ఎం పి హెచ్ ఈ ఓ ప్రకాష్, హెచ్ ఎస్ ఉమా, పి హెచ్ ఎన్ సైదాబి హెచ్ వి భాగ్యలక్ష్మి,ఏ ఎన్ ఎం లు వాణి ప్రభావతి సౌభాగ్యవతి ఎం ఎల్ హెచ్ పి లు శిరీష సునీత అనూష మేఘన మహంకాళిరావు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## కోటికొక్కడు మా వీర కోటి మాస్టరు



**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** పదిమందికి మార్గదర్శకులు ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చే సేవాతత్పరుడు యుటిఎఫ్ సీనియర్ నాయకులు వీర కోటి మాస్టారు కోటి మందిలో ఆయన లాంటివాళ్ళు ఒక్కరు ఉంటారని ఫిజికల్ డైరెక్టర్ రమేష్ అన్నారు. ఉపాధ్యావృత్తిలో తాను దిద్దించిన అక్షరాలతో నేడు దేశ విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్న వారే ప్రత్యక్ష సాక్ష్యం అని క్రమశిక్షణకు మారుపేరుగా అజాతశత్రువుగా విద్యార్థిని విద్యార్థుల పాలిట దేవుడుగా స్నేహానికి ప్రాణంగా ఆదర్శ దంపతులుగా మాస్టారు వీరకోటి శోభ లత దంపతులు గౌరవమైన ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘకాలంగా పయనిస్తున్నార న్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగానూ సోషల్ మీడియా ద్వారా పరోక్షంగాను ఆయనకు శుభాకాంక్షలు వందలాదిమంది చెప్పడం జరిగింది అని తెలియజేశారు. వీర కోటి మాస్టారుకు జన్మదిన ఉత్సవ మహోత్సవ శుభాకాంక్షలు మీరు వేసే ప్రతి అడుగు మాకు దిక్సూచి వంటిదని రమేషు చెప్పారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం

● అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం ● ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**పెనుగంచిప్రోలు, జూలై 1 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, తాతయ్య తెలిపారు. మంగళవారం పెనుగంచిప్రోలు గ్రామంలో వడ్డెర పల్లి, యాదవ బజార్, తూర్పు బజారు లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ పెద్దల ఆశీర్వాదమే సమాజ అభివృద్ధికి మూలాధారం. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి ఒక్కరూ గౌరవమైన జీవితాన్ని గడపాలన్నదే మా సంకల్పం. ఈ పెన్షన్ పేదలకు ఒక వరం అన్ని ఎంతో మంది జీవనోపాధిసాగించగలుగుతు న్నారు. అర్హులైన అందరికి పింఛన్లు అందజేస్తున్నాము,ప్రభుత్వం పథకాలను ప్రజల వరకు చక్కగా చేరవేసేందుకు మేము నిబద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేసారు. పెన్షన్లు లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్ లో గుంతల పూడిక పనులు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే

**పెనుగంచిప్రోలు, జూలై 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసి తిరిగి వస్తున్నపుడు స్థానిక టీ డి పి నాయకులు పెనుగంచిప్రోలు బై పాస్ రోడ్డు లో గుంటలను పరిశీలించాలని కోరారు. వెంటనే బైపాస్ రోడ్డు గుంతలను పరిశీలించారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య సాయంత్రానికి గుంటలు పూడ్చే బాధ్యత నాది అన్ని హామీ ఇచ్చారు. ఉదయం హామీ ఇచ్చిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య సాయంత్రం కల్లా కంకర 40 ఎం ఎం. వెట్ మిక్స్ తెప్పించిన్నారు. అదే సమయంలో గ్రామంలో జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగు ఫంక్షన్ కి వచ్చిన ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య కి తెలుపగా వెంటనే ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య బైపాస్ రోడ్డు కొచ్చి తెలుగు దేశం పార్టీ గ్రామ నాయకులు మాదినేని విక్రమ్ తో కలసి పనులను పర్యవేక్షించారు. స్థానికులు ఉదయం చెప్పిన సమస్యను సాయంత్రం కల్లా తీర్చినందుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య కు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలక్ష్మి ,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నలుపునేని కొండ, ఖమ్మం చిరంజీవి,బూరా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు .



# ఇందిరా పార్క్ వద్ద యాదవుల సత్యాగ్రహ దీక్ష






**హైదరాబాద్, జూలై 1 (వార్తాప్రభ) :** తెలంగాణ ఉద్యమ నాయకుడు బీసీ జనసభ అధ్యక్షుడు జేఏసీ కన్వీనర్ రాజారాం యాదవ్, యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆయిలబోయిన రమేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద యాదవ కుల సంఘాల, ప్రముఖ యాదవ రాజకీయ మరియు వ్యాపార పారిశ్రామికవేత్తల ధర్నా కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. యాదవ దీక్ష నాయకులను అభిమానులను సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వందనాలు తెలియజేస్తూ రాజారామ్ యాదవ్, రమేష్ యాదవ్ స్వాగతం పలకడం జరిగింది. అధ్యక్ష స్థానంలో రాజారామ్ యాదవ్, రమేష్ యాదవ్ లు సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ యాదవ నాయకులు యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు సుదీర్ఘంగా ప్రసంగించారు. ముఖ్య కార్యకర్తలు ఎంతోమంది ప్రసంగించడం జరిగింది ముఖ్యంగా రాజారాం యాదవ్ తన సందేశంలో యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని, యాదవుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి పదివేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించాలని, యాదవులకు గొర్రెల మేకల పంపిణీ కార్యక్రమం పున ప్రారంభించాలని, ఎమ్మెల్సీ పదవుల్లోనూ ఇతర చైర్మన్ పోస్ట్ లోను యాదవులకు సమచిత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ యాదవ్ సమాజం ఈ అన్యాయాలను గుర్తించి అందరు ముందుకు రావాలని పోరాటం చేస్తేనే మనకు రాజకీయ న్యాయం జరుగుతుందన్నారు. అధికారం కోసం మనం పోరాటం చేద్దామని యాదవ్ సమాజానికి పిలుపునివ్వడం జరిగింది. మంత్రి పదవి ఇవ్వకుండా యాదవులను దూరం పెట్టడం సమంజసం కాదని ముఖ్యంగా నామినేటెడ్ పోస్టులు చైర్మన్ పోస్టులను జనాభా దామాషా పద్ధతిలో కూడా మాకు ఇవ్వకపోవడం అన్యాయం అని పేర్కొనడం జరిగింది. ముఖ్య నాయకులు పలువురు ప్రసంగించిన తర్వాత హైదరాబాద్ కాంటెస్టెడ్ ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ సుదీర్ఘంగా ప్రసంగిస్తూ యాదవులను యాదవ సంఘాలను ప్రముఖులను అభిమానులను మరియు ప్రతి ఒక్కరికి కలుపుకొని పోదామన్నారు. సంఘాలు ఎన్ని ఉన్నా జేఏసీగా ఏర్పడదాం, 33 జిల్లాల యాదవులను ఏకం చేసి ఉద్యమించి అధికారం సాధించుకుందామన్నారు. మనమెందుకు అడుక్కోవాలని చెప్పడం జరిగింది. రాజకీయ పాఠశాల ఏర్పాటు చేసి రాజకీయ ఉపన్యాసాల ద్వారా యాదవ నాయకులను అభిమానులను కార్యకర్తలను అధికారం హస్తగతం చేసుకొనె క్రమంలో రాజకీయ పాఠాలు నేర్చుకోవాలని, అందుకుగాను నేను ఒక పాఠశాల భవనం లో యాదవులకు బీసీలకు చైతన్యపరచుటకు ప్రతి ఆదివారం రాజకీయ తరగతులు బోధన చేయడం జరుగుతుందని పెద్దలందరూ సలహాలు ఇస్తూ యువత మహిళలు ముఖ్యమైన నాయకులకు రాజకీయ అవగాహన కల్పించుటకు మేధావులను పెద్ద పెద్ద ప్రొఫెసర్లను యూనివర్సిటీల నుండి పిలిపించుకొని పాఠాలు చెప్పించడానికి ఏర్పాట్లు చేశానని తెలుపడం జరిగింది. ముఖ్యంగా యాదవులు ఎవరికి భయపడరని యాదవులను ఎవరైనా చిన్న చూపుచూస్తే సహించేది లేదన్నారు. ఎంతకైనా తాము తెగిస్తామని హెచ్చరించి యాదవులంతా ఏకమై ఐకమత్యంతో పోరాడి అధికారం సాధించుకోవాలని యాదవ సమాజానికి పిలుపునిచ్చారు. సంఘాలు ఎన్ని ఉన్నా ఏకమై ఒకే తాటిపైకి రావాలి. రండి ముందుకు రండి అందరూ కలిసి జేఏసీగా ఏర్పడదాం...... జేఏసీగా ఏర్పడితే ఐకమత్యం మన బలమవుతుందన్నారు. రాజారాం యాదవ్, ఆదిలాబాద్ నాగభూషణం మరియు జాతీయ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో పనిచేద్దామన్నారు. మన హక్కులను సాధించుకుందాం అధికారం హస్తగతం చేసుకుందాం. మనం అడుక్కునేది ..ఏందీ అన్నారు. 33 జిల్లాల నుండి ముఖ్య కార్యకర్తలు అభిమానులు మరియు యాదవ సంఘాల నాయకులు హాజరై తమ తమ డిమాండ్లను సమస్యలను తెలియజేస్తూ యాదవులకు న్యాయం జరగాలని ప్రభుత్వాన్ని హెచ్చరించటం జరిగింది.మనం ఏకమవుద్దామని పిలుపునివ్వడం జరిగింది. కార్పొరేటర్ శ్రీదేవి, కార్పొరేటర్ లలిత లు మాట్లాడుతూ మహిళలు ఎందరో పాల్గొని యాదవులు 33 జిల్లాల నుండి అధ్యక్షులు కార్యదర్శులు వేలాది అ వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసారు.బి.సి.నేత బేరి రామ్ చందర్ యాదవ్ కూడా ప్రసంగించడం జరిగింది.. పోలీస్ డిపార్ట్మెంట్ పర్మిషన్ సమయానికి దీక్షను విరమించడం జరిగింది.

# ఘనంగా జడ్పిటిసి యాదవరెడ్డి జన్మదిన వేడుకలు



**కోడూరు,జూలై 1 (వార్తాప్రభ) :** కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ జన్మదిన వేడుకలను కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరు కోడూరు మండలం జడ్పిటిసి అని మా సమస్యను పరిష్కరించండి అంటూ తన దగ్గరకు వచ్చిన ఎవరికైనా కుల, మతం రాజకీయ పార్టీ బేధం లేకుండా అందరికీ సమానంగా పనిచేస్తూ కోడూరు మండలం ప్రజలందరి అభిమానులను పొందుతున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వైద్య పరీక్షలకు ఏర్పాట్లు

● నేడో రేపో 50% స్కూల్ ఫీజు రాయతీ ●యోగాంధ్ర విజయవంతం సందర్బంగా ● కలెక్టర్ కు ఫెడరేషన్ ఘనంగా సత్కారం ● సింహాద్రి నాధుడు జ్ఞాపిక అందించిన గంట్ల



**విశాఖపట్నం,జూలై 1 (వార్తాప్రభ)** :విశాఖపట్నం జిల్లా జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటుగా వారి పిల్లలకు స్కూల్ ఫీజుల్లో 50%రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తెలిపారు. ఇటీవల జరిగిన యోగాంధ్ర కార్యక్రమం దిగ్విజయం అయిన సందర్భంగా జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టు నాయకులు, జర్నలిస్టులు మంగళవారం కలెక్టర్ కలెక్టరు హరేంద్ర ప్రసాద్ ను శాలువ, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి సింహాద్రి అప్పన్న చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా ప్రెసిడెంట్ పోతుమహంతి నారాయణ లు కలెక్టర్ తో మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచితముగా వైద్య పరీక్షలు నిర్వహించాలని, గత ఏడాది అపోలో కార్పొరేట్ ఆసుపత్రి లో నిర్వహించడం జరిగింది అని ఈ ఏడాది కూడా మంచి కార్పొరేట్ ఆసుపత్రి లో నిర్వహించాలని కలెక్టర్ ను కోరారు..ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టామని ఇప్పటికే సంబంధిత విభాగం అధికారులు కు ఆ బాధ్యత అప్పగిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. జర్నలిస్ట్ ల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ కల్పించాలని ఇప్పటికే వినతి పత్రము అందించామని కలెక్టర్ కు వివరించగా ఫీజు రాయితీ కల్పించడానికి తగిన ఆదేశాలు ఇచ్చామన్నారు,, నేడో రేపో జిల్లా విద్యా శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేస్తామని కలెక్టర్ చెప్పారు ఈ కార్యక్రమం లో జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పీ నారాయణ్,జీ శ్రీనివాస రావు,బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ కార్యదర్శి కింతాడ మదన్,స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీఎస్ జగన్మోహన్,కార్యనిర్వాహక సభ్యుడు అరుణ్ కుమార్,సభ్యుడు రమణ మూర్తి,ఫెడరేషన్ నగేష్ బాబు పాల్గొన్నారు.

# ఉచితంగా అత్యంత ఖరీదైన దంత వైద్యం..





**గుడ్లవల్లేరు,జూలై 1 (వార్తాప్రభ) :** అత్యంత ఖరీదైన దంత వైద్యాన్ని ఉచితంగా ప్రజలకు అందిస్తున్నట్లు గుంటూరు సిబార్ డెంటల్ వైద్య విభాగం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్నె ప్రకాష్, హెచ్ఓడీ డాక్టర్ కడియాల కష్ణకిషోర్ తెలిపారు. మంగళవారం నుంచి జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు మండలం సింగలూరు భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, సరస్వతి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత విలువైన రిమూవబుల్ కంప్లీట్ డెంచర్(తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్) మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంగళ, బుధవారాలు రెండు రోజుల ఈ కార్యక్రమాన్ని గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్‌లో చేపట్టారు. బుధవారం తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్లను మంగళవారం హాజరైన రోగులకు వారి వారి కొలతల ఆధారంగా వైద్యులు అందిస్తారని డాక్టర్ బండారు చెప్పారు. వైద్యులు, సిబ్బంది 30మందికి పైగా ఈ వైద్య సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శి చాపరాల రాజేష్, గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయ ణ(చిన మాస్టారు), ఉద్దంటి శివనాగ మల్లేశ్వరరావు, కోటా పైడేశ్వర రావు, మాచర్ల రమణయ్య, బిత్రా అర్జునరావు, దోనేపూడి ప్రసాద్, తుమ్మలచర్ల లక్ష్మణరావు, ఆకురాతి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు అందించే భీమా యోజన పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చుకోవాలి

- సి.వి.ఎన్. భాస్కర రావు



**జి.కొండూరు,జూలై 1 (వార్తాప్రభ) :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందించే భీమా యోజన పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చుకోవాలని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ సి.వి.ఎన్. భాస్కర రావు పేర్కొన్నారు.యూనియన్ బ్యాంకు వారి సహకారంతో ఖాతాదారులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కె డి సి సి బి) ఆవరణలో ఆ బ్యాంక్ మేనేజర్ ఎస్ డి. కరీముల్లా ఆధ్వర్యంలో మంగళవారం వివిధ బీమా యోజన పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భాస్కర రావు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ ఎల్ బి సి( %ూదీజ%) కోఆర్డినేటర్ డి. శ్రీనివాసరావు అటల్ పెన్షన్ యోజన ఆవశ్యకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ డి యం ప్రియాంక, పి డి డి ఆర్ డి ఎ నాంచార్ రావు, కేడీసీసీ బ్యాంకు జి.యం ఎన్. రంగబాబు, జి.కొండూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు, ఏ యం సి మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, కే డి సి సి బ్యాంకు సూపర్వైజర్ ఎన్. కోటేశ్వరరావు,గ్రామస్తులు పజ్జూరు శ్రీనివాసరావు,బ్యాంక్ సిబ్బంది,ది ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# నిస్వార్ధంతో సేవలందిస్తున్న వైద్యులను గౌరవించటం మన బాధ్యత : కిరణ్ కుమార్ ముప్పాళ్ళ







**హనుమాన్ జంక్షన్,జూలై 1 (వార్తాప్రభ) :** ప్రజల ఆరోగ్యం కోసం నిస్వార్ధంతో సేవలందిస్తున్న వైద్యులని గౌరవించడం మన బాధ్యత అని వారధి ఫౌండేషన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి ముప్పాళ్ల కిరణ్ కుమార్ పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం హనుమాన్ జంక్షన్ లో సేవలందిస్తున్న పలువురు వైద్యులని ఫౌండేషన్ తరపున సన్మానించారు. చిన్న పిల్లల ఆరోగ్యం కోసం తక్కువ ఫీజు తో వైద్యం అందిస్తున్న డాక్టర్ పుషాడపు శ్రీకాంత్, చిన్న వయసులోనే సొంతంగా ప్రజా వైద్యశాల ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యం అందిస్తున్న డాక్టర్ నడిమింటి బాలరామకృష్ణ, ఆర్ ఎంపీ డాక్టర్ గా కొన్ని దశాబ్దాలుగా అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న వేమూరి వెంకటేశ్వరరావుని వారి వైద్యశాలలకు వెళ్లి స్వయంగా అభినందనలు తెలియజేశారు. దుశ్శాలువా, మెమెంటో లతో సత్కరించారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు మరింతగా కృషి చేయాలని కోరారు. ఫౌండేషన్ ప్రతినిధులు వేగిరెడ్డి నరసింహబాబు, బోయపాటి ప్రసాద్, గూడవల్లి మధుసూదనరావు, వెనిగళ్ల ఫణి, బ్యాంకు ఆఫ్ ఇండియా బిఎస్ఏ వేగిరెడ్డి బాలాజీ పాల్గొన్నారు.

# సోషల్ మీడియాను ఆయుధంగా వాడండి: జగన్

**అమరావతి,జూలై 1 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. అన్యాయాలను, అక్రమాలను ప్రజల దృష్టికి తీసుకురావడానికి సోషల్ మీడియాను ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈరోజు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలతో జరిగిన సమావేశంలో జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... యువజన విభాగం పార్టీలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలని జగన్ అన్నారు.

# ప్రతి రుణంపైనా పర్యవేక్షణ తప్పనిసరి..

● రుణాలను జీవనోపాధి కార్యక్రమాలకు ఉపయోగించాలి ● సంపద సృష్టి కోసం సద్వినియోగం చేసుకోవాలి ● ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,జూలై 1 (వార్తాప్రభ) :** స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి తదితరాల ద్వారా పొందిన రుణాలను తప్పనిసరిగా జీవనోపాధి కార్యకలాపాలకు, సంపద సృష్టికి సద్వినియోగం చేసుకొని, ఆర్థిక వృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన వార్షిక రుణ–జీవనోపాధి ప్రణాళిక నుంచి సూక్ష్మ రుణ ప్రణాళిక – జీవనోపాధులుపై సమావేశం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలు పొందే రుణాలపై పర్యవేక్షణ చేసి.. ఆ రుణాలను కుటుంబాల ఆర్థిక సాధికారతకు ఉపయోగపడేలా చేయిపట్టి నడిపించాలని అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. రుణాలను ప్రణాళికాయుతంగా సద్వినియోగం చేసుకుంటూ సంపద సృష్టికి బాటలు వేసుకోవాలన్నారు. జిల్లాలో 16 మండల సమాఖ్యలు, 767 గ్రామ సమాఖ్యలు, 24,880 స్వయం సహాయక సంఘాలు, 2,47,611 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. 2024–25లో 1,93,691 మంది ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ. 1,147.59 కోట్లు మేర రుణ మద్దతు లభించిందన్నారు. 2025–26కు సంబంధించి స్వయం సహాయక సంఘాల సభ్యుల వ్యక్తిగత జీవనోపాధి అవసరాలు ఆధారంగా దాదాపు రూ. 1,266 కోట్ల వార్షిక రుణ–జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు వివరించారు. కుటుంబ స్థాయి సర్వే ఆధారంగా ఈ వార్షిక రుణ ప్రణాళికకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. రుణంగా తీసుకున్న ప్రతి పైసాను సద్వినియోగం చేసుకునేలా స్వయం సహాయక సంఘాల సభ్యులకు మార్గనిర్దేశనం చేయాలని, అప్పుడే రుణ మద్దతు లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త నినాదంతో ముందుకెళ్తోందని, స్వయం సహాయక సంఘాల మహిళలు వివిధ రకాల రుణాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, ఇందుకు డీఆర్డీఏ అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎంసీపీ) నేరుగా ఆన్‌లైన్లో ఏపీఎం నుంచి బ్యాంకు మేనేజర్‌కు వెళ్తుందని వివరించారు.



**సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం:** ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లక్ష్యాలను చేరుకునేందుకు వీలుగా జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎల్‌డీఎం కె.ప్రియాంక వివరించారు. బ్యాంకింగ్ సేవలను చాలా సరళంగా పొందడంతో పాటు కుటుంబాల ఆర్థిక వృద్ధికి అందుబాటులో ఉన్న వివిధ బ్యాంకు లింకేజీ సేవలపైనా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, యూఎల్‌బీల్లో కనీసం ఒక శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పీఎంజేడీవై, పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, ఏపీవైలపై అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

